VISALAANDHRA VIJAYAWADA Phone No. 576

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

706125

సంపుటి 7 • విజయవాడ బుధవారం ఆశ్వయుజం 23-1880 [అక్టోబరు 15-1958] • సంచిక 206

అనుమానంమీద డిటెన్షన్‌కి తూర్పు పాకిస్తాన్‌లో ఉత్తర్వు

కలకత్తా, అక్టోబరు 14

ఇచ్ఛిన్నకరమైన చర్యలను పాల్పడకుండా నిరోధించేందుకు అనే మిషతో ఎవరినైనాసరే ముందుగానే డిటైన్ చేయడానికి సైనికాధికారులకు అధికారం కలిగిస్తూ తూర్పు పాకిస్తాన్ గవర్నరు నేడొక ఉత్తర్వు జారీచేశారు.

సైన్యానికి చెందినవారు ఎన్నికల్లో పాల్గొనకూడదని డిగోల్ ఉత్తర్వు

పారిస్, అక్టోబరు 13

నవంబరులో జరుగనున్న జనరల్ ఎన్నికలలో అల్జీరియాలోని సైనికులు, సైనికాధికారులు ఎవరూ పాల్గొనకూడదనీ, అంతేకాకుండా వీరెవ్వరూ రాజకీయ సంస్థలలో ఉండకూడదనీ ఫ్రెంచిప్రధాని జనరల్ డిగోల్ నేడొక ఉత్తరువు జారీచేశారు.

భూ సమస్యాపరిష్కారంలో కాంగ్రెసు ప్రభుత్వాల వైఫల్యం

మన వ్యవసాయ ఆర్థికవ్యవస్థ ఇప్పటికీ నీరసస్థితిలోనేఉందని కమ్యూనిస్టుపార్టీవిమర్శ

పార్టీ వ్యవసాయ విధానానికి జాతీయసమితి ఆమోదం

మద్రాసు, అక్టోబరు 13

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితివారు వ్యవసాయ సమస్యలపై రెండురోజులుగా జరుపుతున్న చర్చలు నేడు ముగిశాయి. కేంద్ర కార్యవర్గంవారు వ్యవసాయసమస్యల విషయంలో తయారుచేసిన పత్రాన్ని కొద్ది సవరణలతో పార్టీ వ్యవసాయవిధాన పత్రంగా స్వీకరించారు.

"వ్యవసాయ సమస్య - కొన్ని అంశాలు" అనే ఈ పత్రంలోని వివరాలివి :

వ్యవసాయ సమస్యలను పరిష్కరించడంలో కేంద్రంలోనూ, రాష్ట్రాలలోను గల కాంగ్రెసు ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. వ్యవసాయపట్టాలూ, కౌలుపరతంపరగా తయారవుతున్నాయి. వ్యవసాయ ఆర్థికవ్యవస్థను పెంపొందించడానికి ఏటా కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నారు. అయినా నేటి వ్యవసాయార్థికవిధానం మాత్రం ఇంకా బహుగుస్థితిలోనేవుంది. పెద్ద పెద్ద భూఖండాలు కొద్దిమంది భూస్వాముల చేతుల్లో కేంద్రీకృతమవుతూ వుండడం వల్ల గ్రామసీమల్లో పేదరికం పెచ్చుపెరుగుతున్నది. నేటి గ్రామసీమల ప్రధాన లక్షణం ఇది. మరొకవైపునుంచి గ్రామసీమల్లో డబ్బుచలామణీ చాలా త్వరగా వ్యాపిస్తోంది. కాని ఇదికూడా పైవర్గాల వారి చేతుల్లోనేవుంది. లోటుబడ్జెటు విధానం కూడా బాగా పెరిగిపోయింది. కొద్ది సంవత్సరాలనుంచీ బ్యాంకు అప్పులు విరివిగా లభించడం వల్ల ఆహారధాన్యాలలో చట్టా వ్యాపారం, వాయిదాబేరం మితిమీరి పెచ్చుల్లికి ఇవి నేటి గ్రామసీమల్లో గోచరించే మరొక అంశం. ఇటీవల కొన్నిచోట్లగా వ్యవసాయోత్పత్తిమీద స్వదేశ విదేశ సుత్తి పెట్టుబడిదారుల ఆధిపత్యం బాగా పెరుగుతూ వస్తున్నది దీని ఫలితంగా ధరలలో ఒడుదుడుకులు, కిట్టుబాటు కానిధరలు పెచ్చుపెరుగుతూ ఉత్పత్తిదారులు దారుణమైన దోపిడీకి గురవుతున్నారు.

వ్యవసాయ పనులకోసం మామూలు వడ్డీకి రైతులకు రుణం దొరకడం అనాటికానాడు కష్టతరమవుతున్నది.

కాంగ్రెసు ప్రభుత్వాలు తయారుచేసిన కౌల్దారీ చట్టాలు నిజానికి పెద్దపెట్టున కౌల్దార్లని తేదఖలీలకు దూరతీశాయి.

ప్రభుత్వం అనుసరించే ఆర్థిక విధానం వల్ల సామాన్య మానవునిపై ఆనాటికానాడు ఆర్థికభారం పడుతున్నది. పెద్ద పెట్టుబడిదారులకు పన్నుల వెసులుబాటు కల్పించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై కొత్తకొత్త ప్రత్యక్షపరోక్ష పన్నులు విధిస్తున్నాయి

వ్యవసాయాన్ని ఆధునికశాస్త్రీయ పద్ధతులపై నిర్వహించడం కూడా కాంగ్రెసు ప్రభుత్వాలకు ఇష్టంలేదు ఇది కేవలం సాంకేతిక వ్యవహారాలకు సంబంధించిన సమస్యకాదు. ఇది వర్గ సంబంధాలకు సంబంధించిన సమస్య నేటి ఉత్పత్తి శక్తులలో ప్రధాన భాగంగా వున్న జనసామాన్యం కార్యాచరణ తప్పకమించాలంటే సాంఘికంగా ఆర్థికంగా మూలపట్టాలోనే మార్పులు తేవలసి వుంటుంది

ఇంతవరకు కమ్యూనిస్టుపార్టీ నడిపించిన వ్యవసాయోద్యమానికి భూమి అనేది ప్రధానాందోళనాంశంగా వుండేది. కాని పెట్టుబడిదారీ సుత్తి తోటల మీదనూ మిగతా కమతాలన్నింటికీ గరిష్టపరిమితిని నిర్ణయించాలి.

అదనపు భూమిని వేదఖలు అయిన రైతులకు, వ్యవసాయ కూలీలకు, పేదరైతులకు పంచాలి.

సాగుకు లాయకైన బంజర్లను ఉచితంగా పంచాలి.

బహు చిన్నకమతాలు అవల్లో ఉన్న తోట ఆదాయం పన్ను పంపిణీలో చిన్న భూఖాయిదులకు, పేదరైతులకు తక్కువ పన్ను విధించాలి. పూర్తిగా పన్నును విధించాలి.

ప్రత్యక్ష పరోక్ష పన్నులను తగినంతగా తగ్గించాలి.

ప్రభుత్వ వ్యాపారాన్ని త్వరత్వరగా పెంపొందించడం ద్వారా ఆహార ధాన్యాల విషయంలోను భూమిలో పండే ఇతర ముఖ్యమైన విషయంలోను ఇప్పటున్న గుత్త వ్యాపారాన్ని అంతంచేయాలి.

రైతులను దారుణ రుణభారం నుంచి విముక్తులను చేయాలి.

తక్కువ వడ్డీకి రైతులకు రుణం దొరికే ఏర్పాట్లు చేయాలి.

వ్యవసాయకూలీలకు కనీస జీతాలు నిర్ణయించి వారికి పనిపాటులు కల్పించాలి.

అదనపు భూమిని పేదఖలు అయిన రైతులకు, వ్యవసాయ కూలీలకు, పేదరైతులకు పంచాలి.

సాగుకు లాయకైన బంజర్లను ఉచితంగా పంచాలి.

బహు చిన్నకమతాలు అవల్లో ఉన్న తోట ఆదాయం పన్ను పంపిణీలో చిన్న భూఖాయిదులకు, పేదరైతులకు తక్కువ పన్ను విధించాలి. పూర్తిగా పన్నును విధించాలి.

ప్రత్యక్ష పరోక్ష పన్నులను తగినంతగా తగ్గించాలి.

ప్రభుత్వ వ్యాపారాన్ని త్వరత్వరగా పెంపొందించడం ద్వారా ఆహార ధాన్యాల విషయంలోను భూమిలో పండే ఇతర ముఖ్యమైన విషయంలోను ఇప్పటున్న గుత్త వ్యాపారాన్ని అంతంచేయాలి.

రైతులను దారుణ రుణభారం నుంచి విముక్తులను చేయాలి.

తక్కువ వడ్డీకి రైతులకు రుణం దొరికే ఏర్పాట్లు చేయాలి.

వ్యవసాయకూలీలకు కనీస జీతాలు నిర్ణయించి వారికి పనిపాటులు కల్పించాలి.

కార్యక్రమం

వ్యవసాయార్థిక వ్యవస్థ పూర్తిగా మారాలంటే :-

కౌల్దార్లు ఏ రూపంలో కౌలు చేస్తున్నప్పటికీ కౌలు భూములపై వారికే యాజమాన్యం ఏర్పడాలి.

చిన్న భూఖాయిదుల స్వంత సాగు చేసుకొనేవారుక్కడలో పంరాకుండా కౌల్దార్లకు దేదఖలీలనుంచి రక్షణ వుండాలి

దారి విధానాలు పెంపొందడంతో పరిస్థితి మారింది. అందుకని ఇప్పుడు భూమి సమస్యతోపాటు పన్నులు, కిట్టుబాటుకాని - ధరల సమస్యలు కూడా ప్రధానస్థానంతహిస్తున్నాయి.

చైనా తీరస్థ దీవుల సమస్యపై నెహ్రూ

ప్రపంచ కోర్టు తీర్పుకు పంపడంవలన ఎలాంటి ప్రయోజనమూలేదని వెల్లడి

విశాఖపట్నం, అక్టోబరు 13

క్విమోయ్, తైవాన్ దీవులు ఎవరికి చెందాలన్న సమస్యను ప్రపంచ కోర్టు తీర్పుకు పంపించడంవలన తూర్పు ఆసియాలోని నేటి సంక్షోభం పరిష్కారం కానేరదనే అభిప్రాయాన్ని ప్రధాని నెహ్రూ వెలిబుచ్చారు.

తటస్థ విధానంపైనా, తైవాన్ సమస్యపైనా భారతదేశ అభిప్రాయాలను శ్రీ నెహ్రూ ఒక వెలువిన కార్యక్రమంలోపాల్గొంటూ తెలియజేశారు. శ్రీ నెహ్రూ అభిప్రాయాలను న్యూఢిల్లీలోరాష్ట్రపతి విశాఖ కార్యాలయంనుండి "లఘు ప్రపంచం" అనే కార్యక్రమం మేరతో ప్రసారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత బ్రిటిష్ రచయిత ఆల్డస్ హక్స్‌లీ, గవర్నర్ థామస్ డ్యూయీ (అమెరికా) గార్లు కూడా పాల్గొన్నారు.

"తటస్థత" అనే పదమంటే తనకిష్టంలేదని శ్రీ నెహ్రూ తెలియజేశారు. భారతదేశం "తటస్థ" విధానాన్ని అనుసరించడం లేదనికూడా ఆయన స్పష్టం చేశారు.

"భారతదేశం ఏ కూటమితోనూ ఏకమవదు. ఎలాంటి సైనిక ఒడంబడికలతోనూ పాల్గొనుమంటోదు ఇప్పటున్న ఏ మిలిటరీ కూటమితోనూ చేరదు.

కాని కూటాలతోనూ, సైనిక ఒడంబడికలతోనూ పాల్గొనుచున్నవారు వలన శాంతిలోనం కృషి చేయలేమని మేము భావించుతున్నాం. ఇతరులతో మన్నిహితంగా కలవడానికి మేము సహాయకారిగా ఉపయోగపడతాం సైనికకూటాలవలన, ఆయుధాలను పెంచుతోవడం వలన నిజమైన రక్షణ ఏర్పడదని మేము అనుకొంటున్నాం.

హక్స్‌లీ యిలా అన్నారు :

ఇండియాలాంటిదేశం ఈ కూటాలకు వెలుపల వుండటమే ప్రపంచానికి చాలఉపయోగకరంగా వుంటుంది. అప్పుడు అది వివిధ దేశాల మధ్య రాయబారాలు జరిపి సమాధానం తేకూర్చడానికి వీలవుతుంది

థామస్ డ్యూయీ నెహ్రూ సమాధానాలు అడిగారు :

అమెరికా శాంతికోసం తన శక్తి మంచన లేకుండా కృషిచేస్తున్నది అలాంటి అమెరికా తటస్థంగా వుండే పక్షంలో దురాక్రమణదారులనుండి దేశాలను కాపాడేదారు యింకెవరుంటారు?

శ్రీ నెహ్రూ: పట్టు విడుపులేని పద్ధతులవలన ఎలాంటి ఉపయోగం వుండదన్న విషయాన్ని ఉభయ పక్షాలవారు గుర్తించాలి. పట్టు విడుపులేని విధంగా మాట్లాడటం రాజకీయ చర్చలకు ఒక అలవాటు పైనా సంబంధాలను ఏర్పరచుకోవడంవలన నిజమైన రక్షణ ఏర్పడుతుందని నేననుకోను పైపెచ్చు దానివలన ఉద్రిక్తపరిస్థితి ఎల్లప్పుడూ కొనసాగుతూ నే వుంటుంది ఉద్రిక్తతావాతావరణాన్ని ఎన్ని పద్ధతులద్వారా తగ్గించితే అంతమంచిదని అందరూ తెలుసుకోవడం అవసరం

డ్యూయీ: దక్షిణకొరియా దురాక్రమణనుండి తనను తాను సంరక్షించుకోలేకపోయింది

నెహ్రూ: డ్యూయీ అన్నమాటలను కాదనే ఉద్దేశ్యం నాకులేదు కాని మిలిటరీ కూటాలు విఫలమైనట్లు చరిత్ర తెలుపుతోంది. పశ్చిమ ఆసియాలో మిలిటరీ కూటమి పూర్తిగా విఫలమైంది.

ఒకేఒక చైనాను మేము గుర్తిస్తాం

తైవాన్ విషయమై ఆంతరంగిక విషయాల్లో జోక్యం కల్పించుకోరాదన్న సమస్యపై ప్రశ్నించగా ప్రధాని నెహ్రూ యిలా అన్నారు:

"మేము ఒకేఒక చైనా ప్రభుత్వాన్ని గుర్తిస్తాం. అది చైనా ప్రజా రిపబ్లిక్ ప్రభుత్వం చైనా విషయంలో మేము మరే ప్రభుత్వాన్ని గుర్తించం. అయితే ఈ దృష్టిలో గానీ మరోవిధంగా క్విమోయ్‌పై బాంబులు వేయడాన్ని మేము అర్థంచేసుకోలేకపోతున్నాం. పరిస్థితి దూరంలో వున్న తన భూభాగంపై వ్యతిరేకతలు బాంబులు వేయడాన్ని ఏ ప్రభుత్వమైనా ఎలా సహించగలుగుతుంది? ఇలాంటిస్థితిని ఏ ప్రభుత్వమూ అంగీకరించడానికి సిద్ధపడదు అయితేఅనేకసందర్భాల్లో చైనా ప్రభుత్వం దురుసు తనంతో వ్యవహరించినదనే విషయంలో నాకే మాత్రం సందేహంలేదు అంతమాత్రాన క్విమోయ్ విషయంలో ఇతరులు తీసుకొన్న వైఖరిని నేనేమాత్రం అర్థం చేసుకోలేకుండా వున్నాను

డ్యూయీ: క్విమోయ్ సమస్యపై చైనా కమ్యూనిస్టులు ప్రపంచకోర్టు తీర్పుకు ఒప్పుకోవడానికి సిద్ధపడితే మేం వ్యాఖ్యాసమితి సలహాయిస్తే బాగుంటుంది అలా అయినపక్షంలో కోర్టుతీర్పుకు అమెరికా బద్ధురాలు కాగలదు.

నెహ్రూ: చైనా ప్రజాప్రభుత్వం క్రిందనున్న భూభాగాన్నే విశాఖ యింతవరకు గుర్తించలేదు. ఇది చాలవిచిత్రపరిస్థితి గదా. తమను గుర్తించని విశాఖకు చెందిన ఒక సంస్థను చైనా ఎలా గుర్తించడానికి సిద్ధపడుతుంది?

మరో ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానం చెప్పుతూ ఆ దీవులు ఎవరికి చెందుతాయన్న సమస్యపై ప్రపంచకోర్టు తీర్పుకు అడగడంవలన సమస్య పరిష్కారం కాగలదని తాననుకోవడంలేదని చెప్పారు.

అరబ్బుదేశాల్లో ఆంగ్లో-అమెరికన్ల దారుణమైన దోపిడీ

అరబ్ ప్రజల రక్తాన్ని పిండి కోట్లాది లాభాలు గడించుతున్న స్థితి

న్యూఢిల్లీ, అక్టోబరు 14

అరబ్బుదేశాలప్రజల రక్తాన్ని పీల్చి, అక్కడున్న చమురు ద్వారా బ్రిటిష్, అమెరికా గుత్తపెట్టుబడిదారులు కోటాను కోట్ల డాలర్ల లాభాలను సంపాదించుకొంటున్నారు.

ఈ విషయం మెటల్ అండ్ ఇంజనీరింగ్ కార్మికుల తృతీయ అంతర్జాతీయ మహాసభలో శ్రీ యమ్. ఇలియాస్ యిచ్చిన నివేదికను బట్టి స్పష్టంగా బయటపడుతోంది.

అధికారయుతంగా ప్రకటించబడిన లెక్కల ప్రకారమే ఒక్క 1955 సంవత్సరంలోనే అమెరికా మధ్య ఆసియా నుండి 120 కోట్ల డాలర్ల లాభాన్ని సంపాదించింది అంటే విదేశాలనుండి అది సంపాదించే లాభాల్లో యిది 40 శాతం అన్నమాట

ఆరేడాదిలోనే 18 బ్రిటిష్ కూటమి కంపెనీలు 36 కోట్ల 70 లక్షల పౌండ్ల లాభాన్ని అరబ్బు దేశాలనుండి సంపాదించాయి

ఆంగ్లో అమెరికన్ గుత్తపెట్టుబడిదారులు వివిధ అరబ్బుదేశాలనుండి సంపాదించుకొంటున్న లాభాలు ఈ క్రింది విధంగా వున్నట్లు ఆ నివేదిక తెలుపుతున్నది.

కువాయిట్. 28 కోట్ల డాలర్లు, సౌదీ అరేబియా: 27 కోట్ల 50 లక్షల డాలర్లు, ఇరాక్: 20 కోట్లు, ఇరాన్: పదికోట్లు, ఖ్వాటార్: 40 లక్షలు, బహ్రీన్ 20 లక్షల డాలర్లు

ఇంత పెద్ద యెత్తున లాభాలను సంపాదించుకొనేందుకు సామ్రాజ్యవాద రాజ్యాలు అరబ్ దేశాల ప్రజలను విపరీతమైన దారిద్ర్యంలో వుంచుతున్నారు.

యూరోపియన్ దేశాల్లోని కార్మికులకు యిచ్చే వేతనాల్లో ఏడోవంతు మాత్రమే అరబ్ దేశాల కార్మికులకు చెల్లించుతున్నారు. అమెరికాలోని వేతనాలతో పోల్చిచూస్తే అరబ్ దేశాల్లోని వేతనాలు మరింత ఘోరంగా కనపడతాయి. బ్రిటిష్, అమెరికన్ గుత్తపెట్టుబడిదారులు అరబ్ దేశాల కార్మికులను ఎంతదారుణంగా దోపిడి చేస్తున్నారో ఇంతకంటే నిదర్శనం వేరే అవసరం లేదు.

అందువల్లనే అరబ్ దేశాల్లోని కార్మికులలో ఈ క్రింది సామెత వాడుకలో వుంది :

"భూమినుండి చమురును మేము పిండుతాం మా రక్తాన్ని ఆంగ్లో అమెరికన్‌లు పిండుకొని త్రాగుతున్నారు".

పి. టి. ఐ ఉద్యోగుల నిరసన సమ్మె వాయిదా

హైదరాబాద్, అక్టోబరు 14

పి టి ఐ. ఉద్యోగులు చేపడు చేయతలపెట్టిన నిరసన సమ్మెను వాయిదా వేశారు. పి. టి ఐ. ఉద్యోగుల సంఘాధ్యక్షులకీ, మేనేజ్‌మెంటుకుమధ్య జరిగిన సంప్రదింపుల ఫలితంగా అక్టోబరు 29 వ తేదీన జరిగే బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఉద్యోగుల బోర్డుల గురించి పరిశీలించడానికి అంగీకరించారు. (పి పి.)

ఫ్యాక్టరీలలో ప్రమాదాలు తగ్గించే మార్గం

కార్మిక చట్టాలను ఖచ్చితంగా అమలు చేయడమేనని మంత్రి శ్రీ సంజీవయ్య

హైదరాబాద్, అక్టోబరు 14

ఫ్యాక్టరీ చట్టానికి సంబంధించిన వివిధ నిబంధనలను సక్రమంగా అమలు జరిపితే అనేక ప్రమాదాలు, అనేక కార్మిక వివాదాలు సంభవించకుండా ఉండేవని కార్మికశాఖా మంత్రి శ్రీ సంజీవయ్య నేడిక్కడ జరిగిన కార్మికశాఖ ఉద్యోగుల ద్వితీయ మహాసభలో మాట్లాడుతూ అన్నారు.

సభకు లేబర్ ఇనస్పెక్టర్లు, అసిస్టెంట్ ఇనస్పెక్టర్లు, లేబర్ ఆఫీసర్లు సభకు వచ్చారు.

మంత్రి శ్రీ సంజీవయ్యగారుమాట్లాడుతూ: "గత బడ్జెట్ సమావేశంలో శాసనసభ ప్రతిపక్ష నాయకుడు, ఫ్యాక్టరీ తనిఖీలు సవ్యంగా జరగడం లేదనీ, ప్రమాదాలు హెచ్చామనీ పలు విషయాలు చెప్పారు. ఇకముందు ఇటువంటి విషయాలకు అవకాశం లేకుండా చూడాలని" అన్నారు ఫ్యాక్టరీలను ఖచ్చితంగా తనిఖీ చేయడంతోపాటు ఫ్యాక్టరీ యజమానులపట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని అన్నారు ప్రతిఉద్యోగి నిజాయితీతో శ్రమపడాలనీ అన్నారు అవిధంగా లేకపోతే తొలగించి వేయడమే మార్గమన్నారు.

ప్రమాదాల నివారణ, ఉత్పత్తి విషయాల బోధనకు ఒక సంస్థ త్వరలో నిర్మించనున్నారని తెలియజేశారు.

ఫ్యాక్టరీల నిర్మాణంలో జరుగుతున్న లోపాలు కార్మిక ప్రతినిధులు వెల్లడిస్తూన్నారేగాని, కార్మికశాఖ ఉద్యోగుల ద్వారా రావడంలేదనీ, అందువేత ఆస్మికి తనిఖీలు జరుపుకూడా ఇకముందు ఉద్యోగులు అప్రమత్తులై ఉండాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీల చీఫ్ ఇనస్పెక్టరు శ్రీ ఆనంచర్ల రామకృష్ణగారు అంతకు ముందుమాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు ఎక్కువసంఖ్యలో అభివృద్ధిఅవుతున్నకొలదీ, అనేక సాంకేతిక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయనీ, ఈ అన్ని సమస్యలను మహాసభలో చర్చించి ప్రభుత్వానికి అందజేయగలమనీ అన్నారు లేబర్ చీఫ్ కమిషనర్ శ్రీ టి. ప్రభాకర్‌నాయుడు కూడా సభకు హాజరయ్యారు. (వి. వి.)

చైనా విద్యార్థులచే విమానం తయారీ

పెన్యాంగ్, అక్టోబరు 14

నవచైనాలోని పెన్యాంగ్ వైమానిక యింజనీరింగ్ కెండర్రీ స్కూలు విద్యార్థులు ఒక విమానాన్ని తయారు చేశారు మొన్న మంగళవారంనాడు దీన్ని విజయవంతంగా ప్రయోగించారు. చైనాలో విమానాన్ని తయారుచేసే విద్యాసంస్థలలో ఈ పెన్యాంగ్ వైమానిక యింజనీరింగ్ కెండర్రీస్కూలు రెండవది క్రితం నెలలో పెకింగ్ వైమానిక యింజనీరింగ్ విద్యాసంస్థ వారు ఎనిమిదిమంది కూర్చోదానికి వీలుండే విమానాన్నొకదాన్ని తయారుచేసిన సంగతి "విశాలాంధ్ర" పాఠకులకు విదితమే.

ప్రస్తుతం తయారు చేయబడ్డ విమానం 65 రోజుల నిరంతర శ్రమ ఫలితం. గ్రామీణ ప్రాంతాల్లో పంటలను పాడుచేసే క్రిములను చంపే మందుల్ని చల్లడానికిగాని, కృత్రిమంగా వర్షం కురిపించడానికిగాని ఈ విమానాన్ని వినియోగిస్తారు దీనిలో విమాన చోదకుడు (పైలెట్) కాక ముగ్గురు వ్యక్తులు కూర్చోవచ్చు. దీనిపై గంటకి 110 మైళ్ళవేగంతో పయనిస్తుంది. (నవచైనా వార్తా సంస్థ)

అణ్వస్త్ర పరీక్షలపై రాజకీయకమిటీలో వివిధ ప్రతిపాదనలు

విశాఖ కార్యాలయం, అక్టోబరు 18

విశాఖ రాజకీయ ఉపసంఘం నేడు అణ్వస్త్ర పరీక్షల విషయమై తిరిగి చర్చ ప్రారంభించింది.

ఈ నెల 31 వ తేదీన జెనీవాలో అగ్రరాజ్య సమావేశం ప్రారంభమయినది మొదలుకొని ఆ సమావేశం సాగినంతకాలమూ అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేయాలని బ్రిటన్ అమెరికాలూ, మరొక 15 దేశాలూ కలిసి చేసిన ప్రతిపాదనపై ఇప్పుడు చర్చ జరుగుతుంది.

ఇదికాక, పరీక్షలను వెంటనే, నిరవధికంగా నిలిపివేయాలని కోరుతూన్న సోవియట్, భారత ప్రతిపాదనలుకూడా సమావేశం ముందున్నాయి.

భారత ప్రతినిధివర్గం తన ప్రస్తుత ప్రతిపాదనను సవరించి, "అణు, హైడ్రోజన్ ఆయుధాల పాటవ పరీక్షలను తక్షణం నిలిపివేయాలి. ఈ నిలుపుదల సక్రమంగా అమలు జరుగుతున్నదీ లేనిదీ కనిపెట్టే ఏర్పాటులను గురించి ఇందులు సంబంధించినదేశాలమధ్య అంగీకారం కుదిరేంతవరకు ఈనిలుపుదల కొనసాగాలి" అని రూపొందిస్తుందని తెలుస్తోంది.

అమెరికా ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జ్ పశ్చిమ రాజ్యాల ప్రతిపాదనను నేటి సమావేశంలో వివరించారు

మెక్సికో, స్వీడన్ ప్రతినిధులు కూడా ఈవేళ మాట్లాడారు.

కరాచీ మునిసిపల్ కార్పొరేషన్ రద్దు

కరాచీ, అక్టోబరు 13

పాకిస్తాన్ సైనిక సర్వాధికారులు నేడు కరాచీ మునిసిపల్ కార్పొరేషన్‌ని రద్దు చేశారు.

అజీజుల్లా హసన్ అనే అతనిని మునిసిపల్ కమిషనరుగా నియమించి కార్పొరేషన్ అధికారాలను అతనికి దఖలుపరిచారు.

కార్పొరేషన్ ఎన్నికలు జరిగింది మొన్న ఏప్రిల్‌లోనే. దేశంలో రాజ్యాంగపాలనకు స్వస్తిచెప్పి సైనిక పాలనను అమలుజరుపుతూ అధ్యక్షులు మీర్జా మొన్నటేసిన ప్రకటనలో అక్రమ ఎన్నికలకు పేడికొనదగ్గదిగా పేర్కొన్నారు.

కాశీ విశ్వ విద్యాలయ విద్యార్థుల పట్ల సానుభూతిగా కటక్‌లోని అనేక కాలేజీలలోని విద్యార్థులు సమ్మె చేశారు.

రాజకీయ పార్టీల మధ్య సహజీవనం

మద్రాసు ఆర్థిక మంత్రి సూచన

మధుర, అక్టోబరు 18

విద్య, భాష, ఆరోగ్యం, గృహ సౌకర్యాలు మొదలుగాగల మూల సమస్యలపై రాజకీయ పార్టీలు పరస్పరం సంప్రతించుకొని ఒక ఉమ్మడి కార్యక్రమాన్ని అమలు జరుపుకోవచ్చునని మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ సూచించారు.

మద్రాసు రాష్ట్రంలో విద్య, భాష సమస్యలపై అవిరామమైన అంగీకారానికి రావడానికి ప్రయత్నించి గణనీయ ఫలితం పొందగలమని కూడా ఆయన చెప్పారు.

గాంధీ జయంతి సందర్భంలో ఏర్పాటుచేయబడిన "సహజీవన వేదిక" పైనుండి ఆయన మాట్లాడారు.

వివిధ రాజకీయ పార్టీల మధ్య సహజీవనంలోను సహకరించుకొనవలసిందే గాంధీజీ సిద్ధాంతాలను అమలు పరచడమేనని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

అభిప్రాయ భేదాలను అణచివేయరాదు అయితే దారిద్ర్యం, నిరుద్యోగాన్ని తొలగించే సమస్యలపైనా, సాంఘిక సంక్షేమ పథకాలను అమలుపరచే విషయంలోనే ప్రయత్నం చేస్తే నూటికి 90 శాతం రాజకీయపార్టీలు ఒక అంగీకారాన్ని కుదుర్చుకుని ఉమ్మడి కార్యక్రమాన్ని జయప్రదంగా అమలు జరుపుకోవచ్చు.

పారిశ్రామిక సలహా సంఘ సమావేశం

హైదరాబాద్, అక్టోబరు 18

పారిశ్రామిక సలహాసంఘప్రథమ సమావేశం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది కాస్ గాజులఫ్యాక్టరీ, హైదరాబాద్ వెజిటబుల్ ప్రొడక్ట్స్, కెల్లం పల్లి ఎనుపుల ఫ్యాక్టరీల సందర్భంలో సలహా యివ్వడానికి ఒక ఉప సంఘాన్ని నియమించారు. సంఘంలో శ్రీఅనంతరామకృష్ణన్, శ్రీసోమప్ప సింగరేణి కనుల మేనేజరు శ్రీ జగన్నాథ్‌ని ఉన్నారు.

కన్వీనరుగా పరిశ్రమల శాఖ కార్యదర్శి పనిచేస్తారు. (వి. వి.)

విశాలాంధ్ర
బుధవారం 15-10-58
శకమాన ఆశ్వయుజం 23-1880

విద్యార్థుల సమ్మెలు

తాము కళాశాలకు చెల్లించే జీతాలు చాలా హెచ్చుగా నున్నందున అందులో నుండి సంవత్సరానికి రు. 30 లు తగ్గించాలని బందరు హిందూ కళాశాల విద్యార్థులు వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు.

ఇదే సమస్యపై నెల్లూరు కళాశాల విద్యార్థులు సమ్మె చేయగా అధికారులు కళాశాలను కొంతకాలం మూసివేశారు.

విద్యార్థుల కోర్కెలను అధికారులు సానుభూతితో ముందుగా పరిశీలించి ఉంటే, పై రెండు సందర్భాలలోను విద్యార్థులు అసలు సమ్మె చేయవలసిన పరిస్థితే కలిగేదికాదు. కాని దురదృష్టవశాత్తు అట్టి సానుభూతి పూర్వకమైన వైఖరి కళాశాల అధికారులలో లోపిస్తున్నది.

సంవత్సరం మధ్యలో రోజుల తరబడి విద్యార్థులు సమ్మెబాటు దిగవలసి రావడంవలన, వారి చదువులకు, అవాంతరం కలిగేమాట వాస్తవం. విద్యాబోధన, విద్యాభ్యాసం – ప్రధాన లక్ష్యాలుగా ఉండవలసిన విద్యా సంస్థలలో సమ్మెలు, తత్ఫలితంగా పీర్పడే చిక్కులు కడ కూడా వాంఛనీయంకాదు.

కాని ఇట్టి పరిస్థితి రాకుండా ముందు జాగ్రత్త పడవలసిన బాధ్యత ప్రధానంగా అధికారుల పైననే గలదని మరొకసారి నొక్కి చెప్పవలసి ఉంటుంది.

రాష్ట్రంలో మరే కళాశాలలో లేని హెచ్చు జీతాలు బందరు కళాశాల అధికారులు వసూలు చేస్తున్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇవి భారంగా ఉండేమాట నిజం, కనుక కళాశాల జీతాలను మిగతా కళాశాలల స్థాయికి తగ్గించడం అత్యవసరం

దీంతోపాటు సైకిల్ షెడ్డు, కావాలసినట్టి కాంటీన్, ఆటస్థలం, విశ్రాంతి గదులు మొదలైన వసతులు ఏర్పరచాలనీ విద్యార్థులు కోరుతున్నారు. ఈ కనీస కోర్కెలను సాధించుకోడానికి సమ్మె అవసరం లేకుండానే అధికారులు తీర్చవలసింది. గేమ్స్ ఫండు ద్వారా పదివేల రూపాయలు, విద్యార్థి సంఘ నిధి పేరుతో కి వేలు వసూలు చేస్తున్న అధికారులు తలుచుకుంటే ఈ సౌకర్యాలు కలిగించటం కష్టమేమీ కాదు.

బందరు కళాశాల రాష్ట్రంలోని ప్రధాన కళాశాలలో ఒకటి. ఇచ్చట 1400 మంది విద్యాభ్యాసం చేస్తున్నారు. దాదాపు వీరందరూ. నూటికి నూరుపాళ్ళు ప్రస్తుతం జరుగుతున్న సమ్మెలో పాల్గొంటున్నారు.

విద్యార్థుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించడానికి బదులు, అధికారులు విద్యార్థులను బెదిరిస్తున్నారు. ఇందువలన నిరసనగా కాలేజీ హాస్టలులోని విద్యార్థులందరూ తమంతట తామే హాస్టలు నుండి వెళ్ళిపోయారు.

విద్యాలయాధికారుల హ్రస్వదృష్టి, మొండితనం పరిస్థితులను ఇంతగా విషమింపజేశాయి.

సవయుగానికి తగినట్లు మన ఆలోచనలను ఆచరణను సరిదిద్దుకోవాలని దేశ నాయకులు పదే పదే హెచ్చరికలు చేస్తున్నారు. ఇటీవలనే ఉపరాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ హైద్రాబాద్‌లో మాట్లాడుతూ విద్యావేత్తలు, ఉపాధ్యాయులు తమ నడవడిక ద్వారా విద్యార్థులకు మార్గదర్శకులు కావాలన్నారు.

కాని కళాశాల పాలక వర్గాలలోని పెద్దలు ఇట్టి విశాల దృష్టిని తరచు ప్రదర్శించుట లేదు. కనుకనే పదే పదే విద్యార్థులు సమ్మెకు దిగవలసి వస్తున్నది.

ఇకనైనా బందరు హిందూ కళాశాలాధికారులు విద్యార్థుల కోర్కెలను సానుభూతితో పరిశీలించి, హెచ్చు జీతాలను తగ్గించి, సమ్మె విరమణకు అనుకూల వాతావరణం కలిగించాలని కోరుతున్నాం.

పదవులలో ఉన్నవారు నీతి నిజాయితీ కల్గిఉండాలి

మద్రాసు సభలో ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ఉద్బోధ

మద్రాసు, అక్టోబరు 12

మనదేశంలో ప్రజాస్వామ్యం పది కాలాలపాటు బ్రతకాలంటే పదవులలోవున్నవారు ఎంతో నీతి, నిజాయితీలతో సామాన్య మానవుని ప్రయోజనాలను సంరక్షించాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ మాట్లాడుతూ అన్నారు.

మద్రాసు నేషనలిస్టు యూనియన్ రజతోత్సవ సభకు అధ్యక్షతవహిస్తూ శ్రీ రాధాకృష్ణన్ ఇంకా ఇలా అన్నారు:

ప్రజా జీవితంలోను, ప్రభుత్వ పరిపాలనలోను ఋజువర్తన వున్నట్టు చేయడానికి మనం నిరూపించుకోవాలి. ఏవైనా ఒక అన్యాయం అధికారుల దృష్టికి వస్తే దానిపై తక్షణం తగు చర్యతీసుకొంటారనే నమ్మకంకూడా ప్రజలకు కల్గించాలి.

నేను మనం అతిక్లిష్టమైన దశలో వున్నాం. మనదేశంలో ఇప్పుడు ప్రజాస్వామిక విధానానికి అగ్నిపరీక్ష జరుగుతోంది. ఈ స్థితినుండి ఇంకా ఉన్నతస్థితికి మనం పురోగమించటమే చూడాలి. ప్రజలు అలక్ష్య భావంవదిలి మానవకల్యాణం, సమానం, అణకువ ఇంకా అలవర్చుకోవాలి. ప్రపంచ మనుష్యుల పరిష్కారానికి ఇంకా ఎక్కువ సామరస్యం చూపాలి. తప్పకుండా నే లక్షణం పెంపొందించుకోవాలి. పశ్చాత్తాపం ప్రకటించగల్గి ఉండాలి. ప్రపంచ సమస్యలు కేవలం ఒప్పందాల ద్వారానే, సంధుల ద్వారానే పరిష్కారంకావు

"ప్రజాస్వామ్యం అంటే ఏమిటి? ప్రతి మనిషీ, ప్రతి వర్గమూ మనదానికి హక్కుండాలి సమాధానపూర్వక వైఖరి, సహజీవన విధానము ఈ దేశయొక్క ప్రత్యేక లక్షణాలు. సేవాసదనం ఈ ఆదర్శాలను అనుసరించి కృషిచేయాలి."

స్త్రీల కర్తవ్యం

భారత మహిళా మండలి ఆధ్వర్యాన ప్రణాళికపై జరిగిన గోష్ఠిలో కూడ శ్రీరాధాకృష్ణన్ మాట్లాడారు. ఈనాడు స్త్రీలను అబలలుగా ఎవరూ చూడటంలేదనీ శక్తిస్వరూపిణులుగాను, జీవస్వరూపిణులుగాను చూస్తున్నారనీ అందుచేత విముక్త భారత నారీమణులు భారతీయ సంస్కృతీ రక్షణకు నడుములు బిగించాలనీ ఆయనఅన్నారు.

ఈ గోష్ఠిలో పలువురు తమ వ్యాసాలను చదువుతూ ప్రణాళికలలో సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత యివ్వాలన్నారు.

చాంగ్‌తో అమెరికా రక్షణమంత్రి భేటీ

తైపే, అక్టోబరు 13

అమెరికా రక్షణమంత్రి నీల్ మెకెల్‌రాయ్ నేడుచాంగ్ కైషేక్‌తో సమావేశం జరిపారు.

ఆసియా-ఆఫ్రికా రచయితల సభ

తాష్కెంట్, అక్టోబరు 18

తొమ్మిది ఆసియా, ఆఫ్రికా దేశాలతో ఒక రచయితల బ్యూరోను స్థాపించాలని ఇక్కడ జరుగుతున్న ఆసియా – ఆఫ్రికా రచయితల మహాసభలో నేడు తీర్మానించారు.

సోవియట్ యూనియన్, చైనా, ఘనా, ఇండోనేషియా, కామరాన్స్, ఐవ్యరీజ్ రిపబ్లిక్, సూడాన్, సింహళం, పాకిస్థాన్ దేశాల రచయితల ప్రతినిధులు ఈ బ్యూరోలో వుండాలని తీర్మానించారు.

భారతదేశ సాహిత్య అకాడమీ తరఫునకూడా ఒక ప్రతినిధిని నియమించాలని తీర్మానించారు.

ఈ బ్యూరో కార్యాలయాన్ని సింహళంలో ఏర్పాటు చేస్తారు.

ఇది కాక మరి రెండు ప్రాంతీయ కేంద్రాలను నిర్వహించాలనీ ఆసియా, ఆఫ్రికా దేశాల్లో జాతీయ సంఘాలను ఏర్పరచాలనీ మహాసభ సిఫారసు చేసింది.

ద్వితీయ ఆసియా – ఆఫ్రికా రచయితల మహాసభను 1960లో కైరోలో జరపాలని నిర్ణయించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిగంటలు

కేరళ అర్థికమంత్రి సూచన

తిరువనంతపురం, అక్టోబరు 13

ప్రభుత్వ కార్యాలయాల్లోను కనీసం నాలుగు గంటలు ఉద్యోగులు సెల్లులను ఏర్పరచాలనీ, ఉద్యోగులందరికీ ఈ విషయంలో తగు హెచ్చరికలు చేయటమే ఆయా శాఖల అధిపతులు ఏమీ ఆనందంతో కల్గించనదనీ ఆర్థికశాఖా మంత్రి శ్రీ అయ్యత్తమీనన్ నేడు కేరళ సచివాలయ ఉద్యోగుల సంఘం వార్షిక సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

"సెల్లులంటే – కమ్యూనిస్టు సెల్లులనుకోకండి సుమా"—ప్రణాళిక సంఘం ఏర్పరచిన సెల్లుల ప్రాతిపదికపై ఇవి పనిచేస్తాయి" అని శ్రీ అయ్యత్తమీనన్ నవ్వుతూ అన్నారు.

ప్రభుత్వోద్యోగులకు సాధ్యమైనంత ఎక్కువగా ఎంప్రిస్తికర పరిస్థితులను కల్గించడమే తమ లక్ష్యమనీ, అయితే కాయకష్టాలా కృషి చేస్తామనీ అన్నారు కాని ఆదే సమయంలో ఉద్యోగులు ప్రజలపట్ల తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాలన్నారు. తమ యిబ్బందులను నిస్సంకోచంగా వెల్లడించుకోవచ్చునన్నారు ప్రభుత్వోద్యోగుల సంఘాలన్నింటినీ ఒకటి ఫెడరేషన్ ఏర్పరచుకుంటున్నట్టు తనకు తెలిసి వచ్చిందనీ, ఇది చాలా అభినందించదగ్గ విషయమనీ, ఉద్యోగులలో భావైక్యతకు ఇది దోహదం కల్గిస్తుందనీ ఆయన అన్నారు.

హైద్రాబాద్, అక్టోబరు 14

రాష్ట్ర కార్మిక సలహాబోర్డు సమావేశానికి, కార్మిక సమస్యలపై అనుబంధంగల ఎవరినైనా సరే ఆహ్వానించడానికి అనువుగా నిబంధనలను సవరించడానికి బోర్డు చైర్మన్‌కు అధికారం యిచ్చారు. ఆహ్వానితులు చర్చల్లో పాల్గొనవచ్చు. ఓటింగ్ హక్కు ఉండదు. (వి వి)

ప్రాచీన కావ్యాలు

శ్రీ తాపీ ధర్మారావుగారి ప్రసంగం

హైద్రాబాద్, అక్టోబరు 13

హైద్రాబాద్ సాహిత్య కళాశాల తెలుగుసాహిత్యసంఘం సమావేశంలో ఆంధ్ర విశ్వకవి శ్రీ తాపీ ధర్మారావుగారు మాట్లాడుతూ ప్రాచీన కావ్యాలను విద్యార్థులు అధ్యయనం చేయవలసిన అవసరం ఉందన్నారు. అయితే ఈ కావ్యాలను వ్యాఖ్యానించడంలో మన భావాలను అందు ప్రవేశపెట్టకూడదనీ ఇందులకు ఆకాశవ్యాలలో లేని పాటాలకు అంటగట్టకూడదనీ అన్నారు. ఇటీవల మనం చరిత్రపై శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు చేసిన వ్యాఖ్యానాలు అందుకు ఉదాహరణ అని అన్నారు. వ్యక్తిగతంగా తామిట్టి వ్యాఖ్యానాలకు వ్యతిరేకమని అన్నారు. విద్యార్థులు చక్కని వ్యవహారిక భాషలో వ్రాయడం అలవర్చుకోవాలన్నారు.

విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు తెలుగు సాహిత్యసంఘానికి ప్రారంభోత్సవం చేశారు.

విజయవాడలో సినిమా టిక్కెట్ల రేట్ల పెంపకం

విజయవాడ, అక్టోబరు 14

విజయవాడలోని సినిమా థియేటర్ల యజమానులు నిన్న సమావేశమై సినిమా హాలు ప్రవేశ రుసుములను ఈ క్రిందివిధంగా మార్చడానికి ఏకగ్రీవంగా నిర్ణయించారు.

మొదటి తరగతి: రూ. 1-51, రెండోతరగతి: 94 నయా పైసలు, మూడోతరగతి: 62 నయా పైసలు, నాలుగోతరగతి: 31 నయా పైసలు.

ఈ కొత్తరేట్లు అక్టోబరు 15 వ తేదీనుండి అమలులోకి వస్తాయి.

హనుమంతరావు కమిటీ సిఫారసులు

ప్రయివేటు పరిశ్రమలకు వర్తింపజేసే సమస్యపైచర్చ

హైద్రాబాద్, అక్టోబరు 13

హనుమంతరావు కమిటీనివేదిక సిఫారసులను ప్రయివేటు పరిశ్రమల్లో అమలు జరిపించే విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు ఒక త్రైపాక్షిక సమావేశం జరిపించింది.

ఈ ప్రయివేటు పరిశ్రమల ప్రతినిధులు, ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, హిందూమజ్దూర్ సభ, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధులు ప్రభుత్వంతరఫున కార్మిక శాఖా మంత్రి, ప్రణాళికా మంత్రి సమావేశానికి హాజరయ్యారు. హాజరైన 18 మంది పారిశ్రామిక ప్రతినిధులు తెలంగాణా నుండే వచ్చారు. రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తరఫున శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి హాజరయ్యారు.

హనుమంతరావు కమిటీ నివేదిక సిఫారసులను అమలుజేయడానికి పరిశ్రమల యజమానులు అనేక అభ్యంతరాలు చెప్పారని తెలుస్తోంది. పరిశ్రమలను మూసివేస్తామని బెదిరించినట్లు కూడా తెలుస్తోంది.

అసలు త్రైపాక్షిక పరిశ్రమల్లో ఈ నివేదిక సిఫారసులను అమలుజరిపించటం ఎంతవరకు ఉచితమని మరొకందరు ప్రశ్నించారనీ, ఇంకొందరు ఈ సిఫారసులను అమలుజేయడం ఆర్థిక స్తోమతు పరిశ్రమలకులేదంటూ వాదించారనీ తెలుస్తోంది.

ప్రభుత్వ ప్రతినిధిగా శ్రీ వి. బి. రాజుగారు మాట్లాడుతూ నివేదిక సిఫారసులు సర్దుబాటుపై అతీతంగానవనీ, ప్రాథమికకనీసం రు 26/- గా అంగీకరిస్తే అధికధరల అలవెన్సు ఇటీ అడ్డె అలవెన్సు మున్నగువిషయాల్లో సమాధానపూర్వక వైఖరి అవలంబించవచ్చునని అన్నట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ ప్రతినిధి అవలంబించిన ఈ రాజీధోరణిని ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు గట్టిగా ఎదుర్కొన్నారు.

త్రైపాక్షిక పరిశ్రమల్లో జీతాలు హెచ్చింపుసమస్యను 1950 నుండి వాయిదా వేస్తున్నారనీ, ఇప్పుడు హనుమంతరావు కమిటీనివేదికనుకూడా దాటవేయడానికి చూస్తున్నారనీ విమర్శించారు. చివరకు ఎట్టి నిర్ణయానికి రాకుండా చర్చలు సమాప్తమయ్యాయి.

సమావేశానంతరం ప్రజాస్వామ్య ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధి పత్రికలవారితో మాట్లాడుతూ పరిశ్రమల యజమానులపట్ల ప్రభుత్వం అవలంబించిన రాజీధోరణి విచారకరమన్నారు. త్రైపాక్షిక పరిశ్రమలలోని కార్మికులు వరంగల్‌లో వలె ఐక్యపోరాటం జరిపితేతప్ప తమకోర్కెలను సాధించుకోలేరన్నారు. (వి వి.)

కాంపౌండర్ల పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, అక్టోబరు 10

1958 సెప్టెంబరు నెలలో ఆంధ్ర మెడికల్ కాలేజి (విశాఖపట్నం); గుంటూరు మెడికల్ కాలేజి (గుంటూరు), ఉస్మానియా మెడికల్ కాలేజి (హైద్రాబాద్) లలో జరిగిన కాంపౌండర్ల పరీక్షలలో ఈ క్రింది నెంబర్లగలవారు ఉత్తీర్ణులైనట్లు ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్ రిక్రూటర్ ప్రకటిస్తున్నారు,

పథమశ్రేణి: లేదు.

ద్వితీయశ్రేణి: 1 2 5 6 8 నుండి 14 16 18 నుండి 22 24 26 28నుండి 37 39 నుండి 41 43 44 46 నుండి 51 53 నుండి 59 61 62 64 65 67 68 70 71 74 80 నుండి 83 85నుండి 88 91 93 95 96 98 101 నుండి 103 106 109 110 112 115 116 118 121 122 125 130 141 నుండి 143 148 నుండి 150 155 157 159 160 163 164 167 169 నుండి 176 179 183 185 189 నుండి 191 194 నుండి 196 198 నుండి 203 205 నుండి 208 210 212 నుండి 215 217 220 221 225 నుండి 228 230 231 234 235 237 238 240 241 243 245 247 నుండి 255 257 259 264 265 267 272 నుండి 274 279 నుండి 283 287 293 294 296.

లక్షాటిపేట తాలూకా మిట్టపల్లి గ్రామంలో 5 వ తేదీ రైతులందరితో సహకార సంఘం స్థాపించబడింది. ఈ సహకార సంఘానికి శ్రీ యస్. వి. పాపారావుగారు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల

ఇక పశ్చిమ రాజ్యాలదే బాధ్యత అని దుష్యా

విశాఖపట్నం, అక్టోబరు 13

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల అనేది యిక పశ్చిమ రాజ్యాల పైనే ఆధారపడివుందని విశాఖలోని సోవియట్ ప్రతినిధిబృందం నేడు పత్రికా గోష్ఠిలో ప్రకటించింది. అందులోనూ ఇది ముఖ్యంగా అమెరికాపైని ఆధారపడి ఉన్నదన్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల విషయమై సోవియట్ వేళంలోను, ప్రాంతాలలోనూ, ఇతరచోట్లా అంతర్జాతీయ తనిఖీ ఏర్పాట్లు చేయడానికి సోవియట్ విముఖమని జరుగుతూన్న ప్రచారం సత్యదూరమని ఈ ప్రకటనలో ఖండించారు.

అమెరికా వైఖరి

అణ్వస్త్రపరీక్షలను అన్ని దేశాలూ వెంటనే నిలిపివేయాలని విశాఖ ఆదేశించాలనేదానికి అమెరికాప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకమని విశాఖ వర్గాలల్లో బాగా వెల్లడయింది.

ఈ పరీక్షలనిలుపుదలపైన అంతర్జాతీయ అణుశక్తి విషయంలోను ఇటీవల అణు శాస్త్రవేత్తలు జెనీవాలో సమావేశమై చేసిన సిఫార్సులను ఈ నెల 31 వ తేదీనుండి జెనీవాలో ప్రారంభం కానున్న అగ్రరాజ్యాల చర్చలకు ప్రాతిపదికగా తీసుకోడానికి తన ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదనిమాత్రం అమెరికా ప్రతినిధి ఒకరు పత్రికావిలేఖరులతో అన్నారు.

ట్యునీషియా ప్రతినిధి ప్రసంగంపై అరబ్బులీగు ఖండన

కైరో, అక్టోబరు 13

అరబ్బులీగు కౌన్సిల్ సమావేశంలో మొన్న శనివారంనాడు విశ్వ అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వాన్ని దూషిస్తూ ట్యునీషియా ప్రతినిధి చేసిన ప్రసంగాన్ని కౌన్సిల్ నేడు ఏకగ్రీవంగా ఖండిస్తూ తీర్మానం చేసిందని కౌన్సిల్ ప్రతినిధి పత్రికావిలేఖరులకు తెలిపారు

నేడు కౌన్సిల్ సమావేశం ప్రారంభంకావడానికి రెండుగంటలు ముందుగానే ట్యునీషియా ప్రతినిధి విమానం ఎక్కి స్వదేశం వెళ్ళిపోయాడు.

ట్యునీషియా ఈ మధ్యనే అరబ్బులీగులో కొత్తగా చేరింది ట్యునీషియా ప్రతినిధికి స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా అరబ్బులీగు కౌన్సిల్ నిన్న ప్రత్యేకంగా సమావేశమయింది.

ట్యునీషియా ప్రతినిధి మాట్లాడుతూ, "అరబ్బులీగు అంతా ఒకటేనా? విశ్వ ప్రభుత్వపు చెప్పుచేతల కింద వ్యవహరిస్తున్నదనీ, ఆ ప్రభుత్వం విశ్వ అరబ్బు రిపబ్లిక్ అనీ, ఆ ప్రభుత్వాన్ని తన దేశం విపరీతంగా ద్వేషిస్తున్నదనీ, దానితో తనకు పొత్తు అసంభవం అనీ ఇంకా ఏమేమో దూషణలు సాగించాడు.

ఈ ప్రసంగం గురించి ఆలోచించేందుకు అరబ్బులీగు కౌన్సిల్ నేడు తిరిగి సమావేశమయింది. ఆ ప్రసంగాన్ని ఖండిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది. కౌన్సిల్ సమావేశం రిజర్వ్‌లోంచి పూర్తిగా తొలగించాలనికూడా నిర్ణయించింది.

ట్యునీషియా ప్రతినిధి ప్రసంగానికి నిరసనగా సమావేశంలో నుంచి లేచి పోయిన విశ్వఅరబ్బు రిపబ్లిక్ ప్రతినిధిని తిరిగి కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొనవలసిందిగా ఆహ్వానించాలని కూడా నేడు తీర్మానించారు.

ట్యునీషియా అధ్యక్షుడు, ఫ్రెంచి ప్రభుత్వ వ్యతిరేకి అయినప్పటికీ అమెరికా బ్రిటన్‌లపక్షపాతి అయిన ట్యునీషియా ప్రభుత్వానికీ, అరబ్బు రిపబ్లిక్‌కి సామరస్యం తగ్గడానికి ప్రయత్నాలు జరిగాయి. మొన్నటి ట్యునీషియా ప్రతినిధి ప్రసంగం ఈ ప్రయత్నాలకు ఒక దెబ్బ అని అనుకొంటున్నారు.

ఎక్స్‌ప్రెస్ పత్రికల్లో కార్మికులకు బోనస్

సుప్రీమ్ కోర్టుకు యజమానుల అప్పీలు

న్యూఢిల్లీ, అక్టోబరు 18

ఎక్స్‌ప్రెస్ పత్రికలలో పనిచేసే కార్మికులకు 1956-57 సంవత్సరంలో పదిహేను రోజుల జీతానికి సరిపడ బోనసును చెల్లించాలని పారిశ్రామిక ట్రిబ్యునల్ యిచ్చినతీర్పుపై యజమానులు చేసిన అప్పీలును విచారణకు తీసుకోవడానికి సుప్రీమ్‌కోర్టు నేడు అంగీకరించింది.

ప్రాసక్రీడలు

కొట్టుకుపోయిన ఆనకట్టలు
బట్టబయలుచేసిన
గూడుపుఠాణీలు
ఖాతరు చేయని ప్రభుత్వాలకు
కాలక్షేపం పదాణీలు

♦ ♦ ♦

గడ్డినక్కిన పాకీ తుపాకీ
హద్దుమీరిన విమ్మట
జాతి గుండెను చావమోదే
బబర్దస్తీ సమ్మట

♦ ♦ ♦

ఎలుగెత్తిపాడిన పాతగొంతుక
వెలుగు రాసిన విమ్మట
రాత్రిపూరా రణగొణధ్వని
గాత్రమిప్పిన చిమ్మట

— ఆరుద్ర

గుత్తితాలూకాలో కాటక పరిస్థితి

గుత్తి, అక్టోబరు 15

గుత్తి తాలూకాలో (అనంతపుర జిల్లా తాలూకాతో సహా) ఇటీవల వచ్చిన వర్షాలవల్ల ప్రయోజనం శూన్యమనీ, ఈ తాలూకాను వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి కరువు పనులు, చౌకధాన్యం డిపోలు మొదలగు సహాయ కార్యక్రమం ప్రారంభించకపోతే పరిస్థితులు విషమిస్తాయనీ అనంతపురంజిల్లా రైతుసంఘ కార్యకర్తల సమావేశం తీర్మానించింది.

గుత్తితాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశం తాలూకా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ బి. నుంకప్పగారి అధ్యక్షతక్రింద గుత్తిలో ఈనెల 6వ తేదీన జరిగింది వివిధ ప్రాంతములనుండి 30 మంది కార్యకర్తలు హాజరయినారు. సమావేశంలో జిల్లారైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ముత్యాలప్పగారు జిల్లాలోని రైతుఉద్యమమును గురించి, నిర్మాణమును బలపరుచుకోవలసిన ఆవశ్యకతను గురించి తక్షణమే జిల్లాలో తీసుకోవలసిన సమస్యలను గురించి మాట్లాడినారు. తరువాతి కార్యకర్తలు తమతమ ప్రాంతములలో పంటల పరిస్థితిని గురించి వివరించిన తరువాత సమావేశం ఇలా తీర్మానించింది.

ఈ మధ్య జిల్లాలో వచ్చిన వర్షములవల్ల పరిస్థితి ఏమీ బాగుపడలేదు.

ఈ తాలూకాలో ప్రధాన వ్యాపార పంట వేరుశెనగ. అది చాలీచాలని వర్షములో విత్తనము వేశారు. అందువల్ల చాలాభాగము మొలకలేదు. పెద్దపడుగూరు, చిన్నపడుగూరు, అప్పుచుపల్లి, కొట్టాలపల్లి, వేల్పుపడుగు లాంటి గ్రామాలలో విత్తనము అమ్ముకొన్నారు. ఉన్నపైరు చాలకాలం వర్షమురానందున యిండిపోయినది. దీనికితోడు గొంగళి పురుగు జీడిపురుగుపట్టి పైరును నాశనంచేసినది విత్తనము వేసిన దాదాపు 2 నెలలకు వర్షమువచ్చినది. కాని తెగుళ్ళవల్ల అది పుంజుకోలేదు.

ఇక ఆహార పంటలను కొర్ర, జొన్న మొదలగు పైర్లకూడా అదే స్థితిలోవున్నాయి. మూడేళ్లపంటకు మించినదాదు.

ఇక వ్యవసాయ కూలీల పరిస్థితి మరీ అధ్వాన్నముగా ఉంది. రైతులు పంటలులేక యేమీ పనులు చేయించుటలేదు. ధాన్యపుధరలు విపరీతముగా పెరిగినవి. ధాన్యము అప్పు పుట్టుటలేదు. అందువల్ల కూలీలు పస్తులు పండుకుంటున్నారు. చేతాపల్లిలో రైతుసంఘ కార్యకర్తలు వీరి పరిస్థితి చూడలేక 4 బస్తాల కొర్రలు మనిషికి 8 శేర్ల ప్రకారం పంచిపెట్టినారు. అట్టేకొడ్డి, మామిడూరు లాంటి గ్రామాలనుండి పశువులు ప్రాంతమునకు వలసపోయినారు.

వాస్తవ పరిస్థితులను తెలియజేసి నందుకు తహశీల్‌దారును పై ఉద్యోగస్థులు మందలించినట్లు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు అనంతపురంలో మాట్లాడుతూ, జిల్లాలో కరువు ప్రమాదం తప్పిపోయిందనీ, పంటలు పండుతాయనీ చెప్పినారు. ఇకపరిస్థితులను పూర్తిగా తెలుసుకొనకుండా త్వరపడిచెప్పినట్లే భావించవలసి వస్తున్నది. వర్షములు రాగానే పంటలు పండినట్లుకాదు. వర్షములు ఎప్పుడు వచ్చినవి? అప్పటికి పంటలు దోస్థితిలో వున్నవి? మొదలగు అనేక విషయములు తారు అంచనా చేయలేదు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు 20 వేల అమెరికా డాలర్లు

బొంబాయి, అక్టోబరు 12

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు అమెరికానుండి 20 వేల డాలర్లు అంటే దాదాపు లక్షరూపాయల త్వరలో ముట్టనున్నట్లు టైమ్సు ఆఫ్ ఇండియా పత్రిక అక్టోబరు 3 వ తేదీన ప్రచురించిన వార్తవలన తెలుస్తోంది.

ఈ డబ్బును అమెరికా ఉక్కు కార్మిక సంఘం మనదేశంలో ఉక్కు కార్మికులలో పనిచేస్తున్న జాతీయ ట్రేడ్ యూనియన్లకు పంపిస్తారట. ఉక్కు పారిశ్రామిక కార్మిక సంఘాలన్నీ కమ్యూనిస్టుల చేతుల్లో ఉన్నాయనీ, వీనిని ఎదుర్కొని పోరాడడానికే ఈ డబ్బును పంపిస్తున్నామనీ అమెరికా ఉక్కు కార్మిక సంఘం ప్రకటించింది. ఈ డబ్బును ముందు అంతర్జాతీయ లోపాఫెడరేషన్‌కు పంపుతారు. ఈ అంతర్జాతీయ సంఘం భారతదేశంలో ఉక్కు పారిశ్రామిక కార్మికులలో ఉన్న "కమ్యూనిస్టేతర ట్రేడ్ యూనియన్" కార్యకర్తలకు, కమ్యూనిస్టులను ఎదుర్కొనేందుకు శిక్షణ యిస్తారు.

అమెరికా ఉక్కు కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు హవార్డ్ హేగ్ న్యూయార్కులో అక్టోబరు 2 వ తేదీన జరిగిన ఒక సభలో మాట్లాడుతూ భారతదేశంలోని ఉక్కు పరిశ్రమలన్నింటిలో కార్మిక సంఘాలు పూర్తిగా కమ్యూనిస్టుల చేతులలో ఉన్నాయి అని అన్నాడు.

ఆవిధంగా హవార్డ్‌హేగ్ తమ లక్ష రూపాయల విరాళంలోని రాజకీయోద్దేశ్యాన్ని బాహాటంగానే బైటపెట్టుకున్నాడు. ఇక భారతదేశ ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కల్గించుకోవడం తప్పు కాదు.

మే 12 వ తేదీనజెమ్‌షెడ్‌పూర్‌లో జరిగిన చారిత్రాత్మకసమ్మె జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు, ప్రభుత్వాలకు, తాతా కంపెనీకూడా సముద్రాల అవతలఉన్నవారి హితులకు కూడా వాలా గాబరా కల్గింది.

ఈ సమ్మె తరువాత జెమ్‌షెడ్‌పూర్ కార్మికులపై విపరీతమైననిర్బంధ విధానం అమలు జరుగుతోంది. అనేకమంది కార్మికులను బర్తరఫ్ చేశారు. కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించకుండా తొక్కివేయుతున్నారు. ఈ నిర్బంధ విధానంలో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆధ్వర్యాన నడుస్తున్న జెమ్‌షెడ్‌పూర్ మజ్దూర్ యూనియన్‌ను కార్మికులనుండి వేరుచేద్దామని కంపెనీ యజమానులు, ప్రభుత్వం ఆశించారు

ఇన్ని నిర్బంధ చర్యలుగాని, జాతీయ ట్రేడ్ యూనియన్ కు ఇచ్చిన మద్దతుగాని, ఆసంఘాన్ని నిలబెట్టడానికి మాత్రం ఉపకరించలేదు.

అందుకే ఇప్పుడు అమెరికానుండి జెమ్‌షెడ్‌పూర్‌లోని జాతీయ ట్రేడ్ యూనియన్ కార్యకర్తలకు 20 వేల డాలర్లుహుటాహుటీన పంపిస్తున్నారు.

మూడోతరగతి రైలు పెట్టెలలో పంకాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 13

ఇంక మూడువేల మూడోతరగతి రైలుపెట్టెలలో మాత్రమే గాలిపంకాలను ఏర్పాటు చేయవలసివున్నదని తెలుస్తోంది

1919 సంవత్సరానికి ముందు మూడోతరగతి రైలుపెట్టెలలో అసలు గాలిపంకాలు లేనేలేవు. అప్పటినుండి ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని అనుసరించి రైలుపెట్టెలలో గాలిపంకాలను అమర్చుతున్నారు.

ఇప్పటివరకూ 8,500 మూడోతరగతి రైలుపెట్టెలలో గాలిపంకాలను అమర్చారు కొత్తగా తయారై వచ్చే రైలుపెట్టెలకు ఈ పంకాలను అమర్చే విషయంలో మొదట ప్రాధాన్యత నివ్వాలనీ, అతడు జాతీయ శ్రీల కంపార్టుమెంటులకు ప్రాధాన్యత నివ్వాలనీ, ఇంకా మిగిలివున్న మూడోతరగతి పెట్టెలకు కూడా పంకాలను అమర్చడానికి మరో అయిదేండ్ల కాలం పడుతుందని అనుకొంటున్నారు.

ఒంగోలు మున్సిపాలిటీకి రుణం

హైద్రాబాద్, అక్టోబరు 14

ఒంగోలు మున్సిపాలిటీ ఒకలారీని అవసరమైన సామగ్రిని కొనేటందుకు గాను 1958-59 లో రు 20/- వేలు రుణం కావాలని కోరిన దరఖాస్తును ప్రభుత్వం గెజెట్‌లో నేడు ప్రకటించారు.

ఆహార సమస్య పరిష్కార మార్గం

భారతీయ జనసంఘం కేంద్ర కమిటీ సూచనలు

న్యూఢిల్లీ, అక్టోబరు 13

భారతీ

కావలెను

మాచేతనూరుకాబడినశాఖవల అమ్మకమునకు పార్టనైరు ఏజెంట్లు కావలెను. వివరములకు, ఉచితశాంపిల్సుకు అడ్రసు చేయండి.

GIRSON KNITTING WORKS,
LUDHIANA (56)

ఆంధ్రయూనివర్సిటీ

డిగ్రీలు, సైటిఫిక్స్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమాలు యిచ్చే కాన్వొకేషన్ 6-12-58 తేది శనివారం సాయంత్రం గం. 5 లకు వాల్తేరులోని విశ్వవిద్యాలయం ఆవరణలో జరుగును. యీ కాన్వొకేషనులో డిగ్రీలు, సైటిఫిక్స్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమాలు స్వయంగా హాజరైగాని, లేక హాజరుగాకుండాగాని తీసుకోవలసిన అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్ణీత ఫారములో యిందుకు నిర్ణయించిన డబ్బును చెల్లించిన చలానాతో జతపరచి 14-11-58 తేదీకి ముందుగా రిజిస్ట్రారునకు అందునట్లు పంపవలెను. నిర్ణీతఫారములు యూనివర్సిటీ ఆఫీసునుండి పొందవచ్చును.

(వై ఆర్ ఎస్)
కె. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రార్, ఆంధ్ర యూనివర్సిటీ
ఆఫీసు, వాల్తేరు 9-10-58

నాగార్జున సాగర్ డామ్

టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బిల్డింగ్స్ మరియు రోడ్లడివిజన్ వారిచే ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు జిల్లా, పల్నాడు తాలూకా విజయపురి సౌత్ పోస్టు, కుడికట్టుడామ్ స్థలంవద్దనున్న వైదారి ఆఫీసులో 25-10-58 తేదీ సా. 4 గం. వరకు తీసుకోబడును. ఆ రోజు సా. 4-15 గంటలకు టెండర్లు తెరవబడును.

15-10-58 నుండి 24-10-58 వరకు టెండరు ఫారములు తక్కువ డాక్యుమెంట్లు వైదారినుండి ప్రతి సెట్ 1 కి రు 8.06 న. పై. లు (సేల్స్ టాక్సుతోసహా) చెల్లించి ఆఫీసుపని చేయు వేళలలో పొందవచ్చును.

లంక మోతుపద్ద సింగరాయ కాలవపై మీదుగా ఒక కల్వర్టు నిర్మించుట, సూపర్‌స్ట్రక్చర్. ఎస్టిమేటు డిపాజిట్టు రు 790/- పనిపూర్తి కాలపరిమితి : 3 మాసములు కాంట్రాక్టుఫారం : లంప్‌సమ్.

(సం) టి వి. నారాయణస్వామి
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, బిల్డింగ్స్ & రోడ్లు డివిజన్ యన్. యస్. డామ్.

బజారు ధరలు

విజయవాడ, అక్టోబరు 14
[మధ్యాహ్నం గం॥ 1 వరకు]

బంగారం ధరలు

నేతిమి : పాట్నా	109	0 0
కలకత్తా	108	4 0
నవరకం	78	0 0
కండి : 100 తులములు	184	0 0
తులము	1	4 0

బియ్యం ధరలు

24 నెంబరు (కొత్తది)	రు. 72	0 0
కంకరబ్బాలు	66	0 0
12 నెంబరు	64	0 0
అక్కర్లు	62	8 0
తరుగు	62	8 0
కొబ్బాయి	62	0 0

అవరాల ధరలు

మినపములు 240 పౌ.	51	8 0
కందులు	58	0 0
పల్లపెసలు(పూరాణి)	72	0 0
పచ్చపెసలు 230 పౌ.	72	0 0
పచ్చపెసలు(పెట్టిన)	69	0 0
పెసరలు (పంచాలు)	51	0 0
శనిగలు (26 పంచాలు)	28	0 0
తులకలు	44	0 0
ఆవులాలు	44	8 0
పంచదార (ఉయ్యూరు)	104	8 0
కొబ్బరిబూరెలు దళ్ళు	89	0 0
కొబ్బరి కాయలు	12	0 0
బెల్లం	4 4-0	6 12 0
మిర్చి ,,	18 8-0	22 8 0
పసుపు ,,		2 10 0
చింతపండు ,,	4-10-0	6 4 0
ఉప్పులకూలి ,,		84 0 0
కిరసనాయిల్ 177 పౌ.		
గుంటూరు	71	0 0
కోకినాడ	71	8 0
నూనె తులము	18	8 0
,, టిన్ 160 పౌండ్లు	22	0 0
కొబ్బరినూనె 1000 పౌ.	208	0 0
,, కొత్త	192	0 0
నంచులు 100	97	8 0
టీపో ఫార్వర్డ్ అక్టోబరు	92	0 0
కర్రలు 1 వ పట్టు	10	0 0
కర్రలు 2 వ పట్టు	11	0 0

కమ్యూనిస్టు మహాసభలు

నెల్లూరు, అక్టోబరు 10

నెల్లూరు తాలూకాలోని ఈక్రింది గ్రామాలలో వరుసగా ఈ నెల 5,7,8 తేదీలలో కమ్యూనిస్టుపార్టీ శాఖా సమావేశములు జరిగినవి. పై సమావేశములలో తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి జి.ఎ. పద్మనాభయ్యగారు పాల్గొన్నారు.

అనుప్రర్తిపాడు: దామరకుదురు కోటయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

మనుబోలు : రగురితో మరల నూతన కమిటీ ఎన్నుకో బడినది. కార్యదర్శిగా శ్రీ చీళ్ళ సుందరం ఎన్నుకోబడినారు.

మడమనూరు : శ్రీ టి కాల కేమయ్య కార్యదర్శిగా ఎన్నుకో బడినారు.

వెంకట్రావుపేట

లక్కిశెట్టిపేట తాలూకా వెంకట్రావుపేట గ్రామ పార్టీ శాఖ ఏర్పాటు చేశారు. కార్యదర్శిగా శ్రీ శ్రీనివాసాచారిగారిని, సహాయ కార్యదర్శిగా శ్రీ పాంబయ్యగారిని ఎన్నుకొన్నారు. తాలూకా మహాసభ ఇక్కడ జరపటానికి, పెద్ద యెత్తున సన్నాహాలు జరపటానికై నిర్ణయం తీసుకొన్నారు.

పడతనపల్లి

ఇటీవల లక్కిశెట్టిపేట తాలూకా పడతనపల్లి గ్రామశాఖ ఏర్పాటు చేయబడింది. కార్యదర్శిగా శ్రీ నులి గొండ రాజయ్యగారిని, సహాయకార్యదర్శిగా శ్రీ అంకం హరయ్యగారిని ఎన్నుకొన్నారు.

సర్వారం

ఇల్లెందు తాలూకా సర్వారం గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ మహాసభ శ్రీ బి. మల్లిక్యయ్యగారి అధ్యక్షతన జరిగింది. శాఖకు శ్రీ వాసం పుల్లయ్యగారు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ కంగల చిన్నబుచ్చయ్య సహాయ కార్యదర్శిగాను ఎన్నుకోనబడ్డారు.

నరసింహసాగరం

నరసింహసాగరం గ్రామ కమ్యూనిస్టుపార్టీశాఖ మహాసభ శ్రీ తోట చిన్న సత్తెయ్యగారి అధ్యక్షతను జరుపబడింది. శ్రీ కంగల రామదాసుగారిని కార్యదర్శిగా సహాయకార్యదర్శిగా తోటచిన్న సత్తెయ్యగార్లను ఎన్నుకున్నారు.

పూలకుంట

ఈ నెల 4 వ తేదీ అనంతపురం తాలూకా పూలకుంటశాఖ మహాసభ జరిగింది. 23 గురు సభ్యులు హాజరైనారు. సభకు కె. అశ్వర్థరెడ్డి, పక్కీరెడ్డిగార్లు అధ్యక్షత వహించారు.

తర్వాత 10 నెలల పార్టీ కార్యక్రమం నివేదికను శాఖ కార్యదర్శి ప్రవేశపెట్టినారు. సభ్యులందరూ చర్చల్లో పాల్గొన్నారు.

7 మందితో కార్యవర్గం, యం. నజ్జార్ సాబు కార్యదర్శిగానూ, టి. కృష్ణారెడ్డి సహాయకార్యదర్శిగాను ఎన్నికైనారు.

పడమటి

పడమటి (పాటిపత్యులు) తాలూకా కమిటీ నుండి శ్రీ కె. కోటయ్య శ్రీ బి. స్వామిరెడ్డిగార్లు హాజరైనారు.

ఒంగోలు నుండి కొత్తపట్నం వచ్చు రోడ్డులో బకింగ్ హామ్ కెనాల్ కమీపంలో ఉన్న పెద్ద వాల్‌కమాన్‌లో నీటి ప్రవాహానికి యేటా యిచ్చరు, మట్టిగుట్ట మరణిస్తున్నారు. కాన దీనిని వెంటనే మరమ్మతు చేయాలని కోరుతూ మహాసభలో తీర్మానించారు.

కొత్తపట్నంగ్రామంలో మాగాణి సాగుబడికి, ఆకుతోటలకు కొరువుల నీరు తోడటానికి ఒంగోలు నుండి కొత్తపట్నానికి విద్యుచ్ఛక్తి ఏర్పాటు చేయాలని పేర్కొని తీర్మానం చేశారు.

ఇక్కడ 222 పౌనుల అమోనియా సల్ఫేటు బస్తా 1కి 54-3-0 పెట్టి రైతులు కొనలేకున్నారు. కాన కొత్తపట్నం క్రెడిట్ సొసైటీకి సూపరు సప్లయేయాలని తీర్మానించారు. శ్రీ షేక్ ఫకురున్ సాహెబ్‌గారిని కార్యదర్శిగా, 5 గురితో గ్రామ కమిటీని ఎన్నుకొన్నారు.

నరసరావుపేట

నరసరావుపేట కమ్యూనిస్టుపార్టీ ప్రథమ మహాసభ ఈ నెల 5 వ తేదీ శ్రీ షేక్ బాదర్‌వలి అధ్యక్షతనజరిగింది. 60 మంది సభ్యులు హాజరైనారు. జిల్లా పార్టీ సభ్యుడు శ్రీ పి. శ్రీరాములు, తాలూకా పార్టీ కార్యదర్శి కాంద్రగుంట వెంకటేశ్వర్లుగార్లు మహాసభలో పాల్గొన్నారు. గత సంవత్సరంనుండి పార్టీ కార్యకలాపాలను సమీక్షిస్తూ కార్యదర్శి శ్రీ మేడికొండూరు వెంకటేశ్వర్లుగారు మాట్లాడారు.

పట్టణంలో వెంటనే చౌకడిపోలు పెట్టాలనీ, పట్టణంలోని బెంచిలోగ్లను రద్దుచేయాలనీ, పట్టణంలో వెయ్యిచెట్ల ప్రతిష్ఠని ప్రభుత్వమే ఖరీదుచేయాలనీ కోరుతూ తీర్మానించారు.

ఈక్రింద వారితో పట్టణ కమిటీని ఎన్నుకొన్నారు.

శ్రీ మేడికొండూరు వెంకటేశ్వర్లు, కన్నమశెట్టి లింగయ్య, పొన్నూరు ఆంజనేయులు, కాకమాను వీరభద్రయ్య, అంకం జాను.

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం పట్టణ కమ్యూనిస్టు పార్టీ శాఖ మహాసభ ఈ నెల 1 వ తేదీన శ్రీ మహ్మద్ షరీఫ్‌గారి అధ్యక్షతన జరిగింది. శ్రీ వంకా సత్యనారాయణగారు అమృతసర్ మహాసభ రాజకీయ తీర్మానాన్ని వివరించారు. తరువాత, శ్రీ జి. వి. నరసింహారావు కార్యదర్శిగా, 11 మందితో పట్టణ కమిటీని ఎన్నుకున్నారు

రాత్రి శ్రీ మహ్మద్ షరీఫ్‌గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ ఎం. వి. ఎస్. కవర్ధిగార్లు మాట్లాడారు. సభకు సుమారు 8 వేలమంది ప్రజలు వచ్చారు.

సభానంతరం తణుకు తాలూకా బాలికల కష్టజీవి బుర్రకథ చెప్పారు.

అనంతవరం

తెనాలి తాలూకా అనంతవరం గ్రామకమ్యూనిస్టుశాఖా మహాసభ ఇటీవల జరిగింది. తాలూకా కమిటీ కార్యదర్శి శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ హాజరయ్యారు. రగురితో గ్రామ కమిటీని ఎన్నుకొన్నారు. శ్రీ ఘంటిపాళ్ల ఉమామహేశ్వరరావుగారు కార్యదర్శిగా, శ్రీ వెంకటేశ్వరరావుగారు సహాయ కార్యదర్శిగా ఎన్నికైనారు.

పొచ్చర

బోధ్ తాలూకా పొచ్చర గ్రామ కమ్యూనిస్టుమహాసభ సెప్టెంబరు 30 న ఎ. ఎల్. రెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. నల్ల నర్సింగరెడ్డిగారు కార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

బాపట్ల తాలూకా యువజన సభ

బాపట్ల, అక్టోబరు 11

బాపట్ల తాలూకా యువజన సంఘం కార్యకర్త సమావేశం శ్రీ నల్లమోతు వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతన బాపట్లలో జరిగింది. మహాసభ తదనంతరం తమ గ్రామాల పరిస్థితిని చర్చించి, కొంత కార్యక్రమం తీసుకొన్నారు. ఈ నెల 26, 27 వ తేదీల్లో తాలూకా పర్యటన సమావేశం బాపట్లలో జరగాలని నిర్ణయించారు.

గుంటూరులో స్టేడియం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

రాయలచెర్వు రెగ్యులేటర్ కట్టాలి

పుత్తూరు తాలూకా కమ్యూనిస్టు మహాసభ విజ్ఞప్తి

పుత్తూరు, అక్టోబరు 13

పుత్తూరు తాలూకాలో ప్రధాన జలాధారమయిన రాయలచెర్వు తూముకు మరమ్మత్తులు జరిపి, రెగ్యులేటరు నిర్మించాలని, సత్యవేడు అనకట్ట పని ప్రారంభించాలని చిత్తూరుజిల్లా పుత్తూరు తాలూకా కమ్యూనిస్టు మహాసభ తీర్మానించింది.

తాలూకా మహాసభ ఈ నెల 8, 9 తేదీలలో శ్రీ ఇ. గోవిందప్ప జాయము, శ్రీ పురుషోత్తం గార్ల అధ్యక్షతను జరుపబడినది. జిల్లా కమిటీ సభ్యులు శ్రీ కె. బసిరెడ్డి రాజకీయ తీర్మానంపైనను శ్రీ జి. శివయ్య (జిల్లాకమిటీ సభ్యులు) పార్టీ నిబంధనావళి, పార్టీ నిర్మాణముపైన నివేదిక సమర్పించారు. తాలూకాలో పార్టీ చేసిన కృషిపై శ్రీ ఎ. రామచంద్రరెడ్డి నివేదిక ప్రవేశపెట్టారు. చర్చల అనంతరం నివేదికను ఆమోదించారు.

మహాసభలో 15 మంది సభ్యులతో కూడిన తాలూకా కమిటీని, 5 మంది గలసెక్రటేరియట్‌ను ఎన్నుకొన్నారు. తాలూకాకమిటీ శ్రీ ఎ. రామచంద్రారెడ్డిని తాలూకా పార్టీ కార్యదర్శిగా ఎన్నుకొంది. భూసంస్కరణలు తాలూకాలో విద్యుచ్ఛక్తి పథకాల విస్తరణ మొదలగు సమస్యలపై కూడా తాలూకాకమిటీ తీర్మానాలు చేసింది.

గార్లదేవుపురం పంచాయితీకి కమ్యూనిస్టు ఎన్నిక

గార్లదేవుపురం, అక్టోబరు 9

కర్నూలు తాలూకా గార్లదేవుపురం పంచాయితీబోర్డు ఒకటవ వార్డుకు నేడు ఉపఎన్నిక జరిగింది. కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పి. సి. మద్దలేటిరెడ్డిగారు పోటీలేకుండా యెన్నుకోబడినారు.

గత రెండు సంవత్సరాలుగా కమ్యూనిస్టు, కాంగ్రెసు తదితర రైతులు కలిసి పైరుకాపలి, గొర్రెల వేలం మొదలైన గ్రామసమస్యలు పరిష్కరించడానికి గ్రామ రైతు సంఘమనే పేరుతో విద్యసంఘటన ఏర్పడింది. ఈ విద్యసంఘటన ఫలితంగా పై ఎన్నిక పోటీలేకుండా జరిగింది.

సమరసంగా కార్మిక వివాద పరిష్కారం

కడప, అక్టోబరు 12

కడప పట్టణమందు మణి హోటల్స్‌లో పనిచేస్తున్న శ్రీ టి. ఆర్. గోపీ, రామకృష్ణ పట్టిగార్లకు, హోటల్ మేనేజిమెంటుకు వివాదము ఏర్పడినది. హోటల్ ప్రొప్రయిటర్ యస్. మణిగారు, హోటల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జె. సి. సుబ్బన్న, జి. శ్రీనివాసులరెడ్డిగార్ల సమక్షములో టి. ఆర్. గోపీకి రు. 350/లు, రామకృష్ణకు రు. 112/లు ఇచ్చునట్లు ఒప్పుకొని ఆ డబ్బును చెల్లించినారు.

శారదానది పొంగి గ్రామాలుజలమయం

యలమంచిలి తాలూకాలో 5 లక్షల రూపాయల అస్తి నష్టం

యలమంచిలి, అక్టోబరు 11

యలమంచిలి తాలూకాలో అధిక వర్షాలవల్ల శారదానది గట్లుపైబడి పొర్లింది. వరి, చెరకు పంటలకు అపార నష్టం కలిగింది. (ఇదివరకే కొన్ని వివరాలిచ్చాం. మిగతా వివరాలివి కం.)

జంపపాలెం వద్ద ఏటికి 2 వైపుల 3 గండ్లు పడినవి. కుడివైపున 3 ఫర్లాంగులు పొడుగున పెద్ద గండి పడినది. ఏరు పూర్తిగామళ్ళి 15 గ్రామాల పల్లపు భూములు, సుమారు 10 వేల ఎకరాలు పూర్తిగా జలమయమైనవి. ఇంతవరకు సంగోరు ప్రాంతం కూడ ముంపుకు నుండి తేలలేదు. జంపపాలెంవద్ద ఇప్పటికి 100 ఎకరాల వరి, చెరకుపంట యిసుకమేట పెట్టినట్లు తెలిసింది. 10 యిండ్లు, ఒక మేడ సంగోరు భాగము నేలమట్టమైనవి.

శారదానది దిగువ ప్రాంతాన నూరీడుగడ్డ అయిదారుపోట్ల గండ్లు పడటంవల్ల ఆ ప్రాంతపు పల్లపు భూములు నీటిముంపునుండి ఇంతవరకు తేలలేదు. వెళ్ళి చూడటానికికూడా అవకాశంలేదు. రాకపోకలు, తపాలా స్థంభించిపోయినవి. తొడలూరు నీరు వారడంవల్ల కొన్ని గ్రామాలలో యిండ్లు కూలిపోయినట్లు వార్తలు వస్తున్నాయి.

కలెక్టరు, తివాస్సీలుదారు, అసిస్టెంటు యింజనీరు వరదప్రాంతాలకు వెళ్ళి నష్టాన్ని స్వయముగా పరిశీలించారు. 5 లక్షల రూపాయలు నష్టమని అంచనా వేయబడుతున్నది. ఏటికి పడినగండ్లు శాశ్వతముగా నైననూ వెంటనే పూడ్చవలయుదలయిటువైపు తరిసే వర్షాలవలన ఇంకను పూర్తి పంట నష్టం కలుగగలదు. ఇందును గురించి రైతులు నిన్నటి దినము స్థానాధికారుల వద్దకు అర్జీలు యిచ్చి తమ కష్టాలను తెలియపర్చుకున్నారు.

శ్రీకాకుళం జిల్లాలో 24 దుర్కులవర్షం

శ్రీకాకుళం, అక్టోబరు 10

శ్రీకాకుళంజిల్లాలో గత 8, 9 తేదీలలో సుమారు 12 అంగుళాల వర్షం కురిసింది. కాపరా రైల్వే స్టేషనుండి తిలారువరకు నీటి ప్రవాహం పుష్కలంగా వుండుటచే వ్యాపారులకు రెండవ తేదీన సుమారు 8 గంటలు నిలిచిపోయాయి. జనతా ఎక్స్‌ప్రెస్ చీపురుపల్లి నిలకడముప్పయ్యవ అవేశాయి. కాపరానుండి బయలుదేరి వస్తూమిడిబండి నీటిప్రవాహం వలన సంగువాడకి కొద్ద లిక్షిమప్పయ్య రైల్వే రహదారికి గండిపడుటచే తెల్కూలినుండే తిరిగి వచ్చింది. వారజాసి, హడుబంగికి మధ్యకూడ గండి పడింది.

నాపడానుండి మర్రిపాడు వరకు ట్రంకురోడ్డు మీదనుండి నీటి ప్రవాహం 4 అడుగుల ఎత్తున పారుతున్నది. రూటు బస్సులన్ని ఐందు చేశాయి.

నాపడా ప్రాంతము షుమారు 5 వేల ఎకరాల వరకు ముంపు అయింది. గతసంవత్సరం అనావృష్టి వలన పంటలు పూర్తిగా పోయినవి.

మళ్ళీ ఈప్రాంతం ముంపుకు వలన పంటలుపోయే ప్రమాదంవుంది.

ఈ ప్రాంతంలో గండ్లుపడని చెరువులు లేనేలేవు. ఈ జిల్లాలోనిట్లా పెద్దది దాలిచెరువు. దానికి రెండు చోట్ల గండ్లుపడే ప్రమాదంవుంది. రైతులు 200 మంది గండ్లకు అడ్డంగా పరగట్టువేస్తున్నారు. చెరువుకు గండి పడితే రైల్వే రహదారి కొట్టుకుపోతుందని అధికారులు రహదారి కాపలా వుంచారు.

చిట్టివలసలో అధిక వర్షాలు

చిట్టివలస, అక్టోబరు 9

చిట్టివలసలో ఈ నెల 7, 8 తేదీలలో విశేషంగా వర్షం కురిసింది. గోస్తనీనది, చిట్టివలస ఆనకట్టపద్ద రోడ్డుమీద 7వ తేదీ రాత్రి నీరు పారుదల ప్రారంభించింది. 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు చిన్న, పెద్ద ఆనకట్టల మధ్య రోడ్డుమీద 5 అడుగుల ఎత్తున నీరు పారింది. 8వ తేదీ ఉదయం 8 గంటలనుండి 23 గంటలు ప్రయాణాలు ఐందు అయినవి. 9వ తేదీ మధ్యాహ్నంకు యథాప్రకారం బస్సులు, బస్సులు నడుస్తున్నవి.

చుట్టుప్రక్కల గ్రామాలకుగాని, మనుష్యులు, జంతువులకుగాని ముప్పు వాటిల్లలేదు. నదిప్రక్కన ఉన్న పంటలకుమాత్రం నష్టం కలగవచ్చు

నిడదవోలులో కలరా

నిడదవోలు, అక్టోబరు 11

నిడదవోలులో కలరా వ్యాపించింది. సుమారు పదిమంది రోగులకు మంచాయితీబోర్డు వారిచే ఇంజక్షన్ చికిత్సచేస్తున్నారు. మూడుగురు మంది ప్రజలకు కలరా ఇంజక్షనులు ఇచ్చారు.

'కావాలనే అశాంతి పరిస్థితి కల్పిస్తున్నారు'

ఐ. యన్. టి. యు. సి. చర్యలపై సింగరేణి కార్మిక నాయకుల ప్రకటన

కొత్తగూడెం, అక్టోబరు 13

పట్టుకుని 10 మంచికూడా తమ వైపు లేకపోయినప్పటికీ, ఏదో ఒక విధంగా కంపెనీ మేనేజిమెంటూ, లేబరు డిపార్టుమెంటూ తమ యూనియన్ను గుర్తింపేలా చేయడానికై ఐ.యన్.టి.యు.సి. వారు చేస్తున్న ప్రయత్నంలో భాగమే గత కొద్ది రోజులుగా కొత్తగూడెంలో జరుగుతున్నదురంతాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ టి. బి. విఠల్‌రావు (యు.పి.), ఉపాధ్యక్షులు శ్రీ పర్సా సత్యనారాయణగార్లు నేడు ఒక ప్రకటనచేశారు.

కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లోనూ, తర్వాత రామావరం బహిరంగసభలోనూ తాముచేసిన అల్లరులు విఫలమయినందువల్ల యూనియన్ కార్యకర్తలపై డ్యూటీలో వుండగానే ఐ.యన్.టి.యు.సి.వారు దాడిచేయడం జరిగిందని పేర్కొంటూ ఇలా వివరించారు:

"ఈ రౌడీ చర్యలు సహజంగానే కార్మికుల్లో తీవ్రసంచలనం కలిగించాయి. రౌడీ చర్యలకు పూనుకున్న ఐ.ఎన్.టి.యు.సి. వ్యక్తులను పట్టుకొని పోలీసులకు అప్పగించుటకై వెతికారు. వెంటనే దొరికిన ఇద్దరిని పోలీసుల ముందర హాజరుపెట్టారు. ఐ.ఎన్.టి.యు.సి. వారి గూండా చర్యలను నిరసిస్తూ 2 వేలమంది శ్రీమతులు కార్మికులు ప్రదర్శన జరిపారు.

ఐ.ఎన్.టి.యు.సి. జాతీయ కాంగ్రెసు నాయకులను, ఎం.ఎల్.ఏ. లను వెంటబెట్టుకొనిపోలీసు అధికారులమీద పత్రికి తెచ్చినట్లు తెలుస్తున్నారు. తమ అనుచరులచేత దరఖాస్తులు పెట్టించి 144వ సెక్షన్ ప్రవేశపెట్టి పరిస్థితి కల్పించారు.

యూనియన్ కార్యకర్తలందరి పైనా ఏదో కారణంచూపి కేసుల్లో యిరికించుకున్నారు.

ముఖ్య నాయకత్వాన్ని కేసుల్లో యిరికించి, యూనియన్ కార్యకలాపాలను కుంటుపరచి ఆ విధంగా కార్మికరంగంలో స్థానం సంపాదించబూనటం ఐ.యన్.టి.యు.సి. వారికి తగనిపని.

అందులోనూ సైనిటాల్‌లో చేసుకున్న ఒడంబడిక తర్వాత అట్టి ఒడంబడికను ఐ.యన్.టి.యు.సి. వారు పాటించుకోవటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.

పోలీసు అధికారులు కూడ రమారమి చేరిన దరఖాస్తులను పూర్తిగా విచారణ జరుపకుండా కేసులు పెట్టటం సరికాదని, ప్రస్తుతం యూనియన్ కార్యకర్తలమీద కేసులు పెట్టుతున్న వారంతా కొలది మాసాలుగా, అరాచక చర్యలు జరిపి చట్టవ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నవారేనని విషయాన్ని గుర్తించుకోవలెనని కోరుతున్నాం.

రాష్ట్రమంత్రివర్గం ఈ విషయాలను శ్రద్ధతో గమనించి స్థానిక ఐ.యన్.టి.యు.సి వారు పనిగట్టుకొని కల్పించుతున్న అశాంతి పరిస్థితులను అరికట్టవలెనని, ఆవిధంగా పారిశ్రామిక శాంతికి తోడ్పడవలెనని విజ్ఞప్తి చేస్తున్నాం.

పార్వతీపురం తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు

పార్వతీపురం, అక్టోబరు 14

పార్వతీపురం తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుని ఈ నెల 6 వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది. ఆ రాత్రి ఆఫీసులో పర్యవసాన సమావేశం జరిగింది. సభ్యులు సాహిత్య వారం గురించి చర్చించారు.

పొలకొల్లు పంచదార ఫ్యాక్టరీ అధికారి మృతి

పొలకొల్లు, అక్టోబరు 10

పొలకొల్లు సహకారి పంచదార ఫ్యాక్టరీ డిప్యూటీ మేనేజరు శ్రీ ఎ. అనంతరావుగారు నిన్న పురపరిణామం గ్యాస్ట్రిక్ అల్సర్‌వల్ల చనిపోయారు. వీరు అనేకమందిని ఉత్సాహపరచి పొలకొల్లు సహకారి పంచదార ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రాథమికంగా కావలసిన ఏర్పాటు తీర్మానాలు పూర్తిచేశారు.

దేవరకొండ తాలూకాను కరువుప్రాంతంగా ప్రకటించాలి

తాలూకా కమ్యూనిస్టు మహాసభ విజ్ఞప్తి

దేవరకొండ అక్టోబరు 14

దేవరకొండ తాలూకా కృషీయ కమ్యూనిస్టుపార్టీ మహాసభ దేవరకొండ పట్టణంలో ఈ నెల 7, 8 తేదీలలో జరిగింది.

మొదటిరోజు తాలూకా పార్టీ కార్యాలయముముందు 150 మంది పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు, శాసన సభ్యులు శ్రీ భర్మభిక్షం అమరవీరుల స్థూపముపై యెర్రజండాను యెగురవేశారు.

శ్రీ పల్లా పర్వతరెడ్డి, పగిడిమర్రి చినమల్లయ్య, బి రామకర్మగార్లు ముగ్గురు అధ్యక్షవర్గంగా ఎన్నుకోబడ్డారు.

మహాసభలో సౌహార్ద్ర ప్రతినిధులుగా రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు, పార్లమెంటు సభ్యులు శ్రీ కేసులపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కమ్యూనిస్టు నాయకులు, రాష్ట్ర శాసనసభ్యులు శ్రీ దొడ్డా నరసయ్యగార్లు పాల్గొన్నారు.

అమృతసర్ పార్టీ తీర్మానాలను, భారత కమ్యూనిస్టు పార్టీ పాలసీని శ్రీ కేసులపల్లి వెంకటేశ్వరరావుగారు వివరించారు.

తదుపరి తాలూకా, ద్వితీయ పార్టీ మహాసభనుండి నేటివరకు పార్టీ చేసిన కృషిని తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వి. నారాయణరావుగారు వివరించారు.

అనంతరం యీ క్రింద తీర్మానాలను మహాసభ ఆమోదించింది.

ఈ సంవత్సరంకూడ. నవాలంలో పక్షాలంపడనందున దేశపు ఫిర్కాలప్పుడు మిగతా అన్నిప్రాంతాలలో మెత్తం పైర్లు దెబ్బతిన్నవి. కాబట్టి ప్రభుత్వం రైతాంగానికి శిస్తులు మాఫీ యిస్తూ సహాయపడాలి.

50 మంది తాలూకా కౌన్సిల్ సభ్యులుగానూ, 11 మంది తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. తాలూకా కమిటీ కార్యదర్శిగా శ్రీ పుచ్చుణి నారాయణరావుగారిని ఎన్నుకొన్నారు.

అనంతరం సాయంత్రం గం. 4 ల నుండి నలుప్రాంతాల నుండి వచ్చిన 2 వేల మంది ప్రజలు ఎర్రజండాలు బ్యానర్లు, దప్పళాలు కొమ్ముబూర, సన్నాయి మేళాలతో వూరేగింపు జరిపారు. శ్రీ పల్లా పర్వతరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

శ్రీ కేసులపల్లి వెంకటేశ్వరరావుగారు మొదలగువారు వుపన్యసించారు.

RONUK
ఎలక్ట్రో ప్లేటింగ్
సాల్టులు
టిన్, జింక్, కాపర్, కాడ్మియం
బ్రాస్, నికెల్
RONUK INDUSTRIES LTD.
BOMBAY - 18.



ప్రెసిడెంటు
ఫౌంటెన్ కలము

ఉయ్యాల తొట్టిలో
ప్రశాంతము
ఎప్పుడు ఒక పీపా బర్గాయిన్స్ గ్రైప్ మిక్చర్ సిద్ధంగా వుంచుకోండి. వాయువు, వొప్పి, కడుపు మంట, అజీర్ణాధిక్యత వగైరాలుండి అది వెంటనే ఉపశమం కలుగజేయును. అది నిరపాయమైనది. అమోఘంగా గుణమిచ్చును.
బర్గాయిన్స్
గ్రైప్ మిక్చర్

-ఇండియాలో తయారుచేసినవారు-
బర్గాయిన్ బర్‌బిడెన్
అండ్ కో (ఇండియా)
25, రలాల్ సిరి, బొంబాయి - 1.

డిస్ట్రిబ్యూటర్లు :
యన్. చిమన్‌లాల్ & కో.
ప్రిన్సెస్‌వీధి, బొంబాయి - 2.

చీకటిలో మీ సహవాసి
ఎవెరెడీ
బ్యాటరీలు

మీ బేటరీ రైటు
సమర్థవంతంగా పెట్టుటకు ఎల్లప్పుడూ ఎస్ట్రెలా బేటరీ వుపయోగించండి అది చాలాకాలము మరియు మన్నిక ప్రధానమైన యెగుబర్చును.



ఎస్ట్రెలా బేటరీస్ లిమిటెడ్
బొంబాయి - మద్రాసు - ఢిల్లీ - కలకత్తా - కాన్పూరు

పాకిస్తాన్‌లో సైనిక నియంతృత్వం

భారత కమ్యూనిస్టుపార్టీ నిరసన

మద్రాసు, అక్టోబరు 13

పాకిస్తానులో ఇప్పుడు ఏర్పడిన సైనిక నియంతృత్వం సామ్రాజ్యవాదులతో మిలాఖతయిన అభ్యుదయ నిరోధక వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నదని భారతకమ్యూనిస్టుపార్టీ జాతీయసమితివారు పాక్ పరిస్థితిపై ఒక తీర్మానం చేశారు.

పౌరహక్కుల నన్నింటినీ అణచివేయడం, పాకిస్తాన్ అంతటా సైనిక కాపలాన్ని అమలుజరపడం, ప్రజాసంఘాలను అరెస్టుచేయడం, రాజకీయపార్టీలన్నింటినీ రద్దుచేయడం, ఇవన్నీ చూడగా పాకిస్తాన్ అభ్యుదయ నిరోధకులూ వారి అమెరికా రాజపోషకులూ ఎంతగా భయపడుతున్నదీ వ్యక్తమవుతుంది. అందుకని వారు పాకిస్తాన్ ప్రజల నణచివేసి, దాదాపు నియంతృత్వాన్ని నెలకొల్పడానికి కృతనిశ్చయులయ్యారు అని ఆతీర్మానంలోవుంది.

ఆ తీర్మానంలో ఇంకా ఇలావుంది:

ఆంగ్లో అమెరికా సామ్రాజ్యవాదుల పశ్చిమాసియాలోని అనేక దేశాల్లో ఎదురు దెబ్బలు తిన్నారు. బాగ్దాదు కూటమిలోని కీలకమైన ఇరాక్‌లో కూడా వారికి దెబ్బతగిలింది. దానితో పిచ్చెత్తిన ఇప్పుడు మరొక ఆసియా దేశ స్వాతంత్ర్యంపై పాత అలవాటు ప్రకారం దాడిచేస్తున్నారు. అభ్యుదయ నిరోధకులకు వత్తాసిచ్చి సైనిక నియంతృత్వ స్థాపనకు దోహదం చేస్తున్నారు.

జనరల్ ఎన్నికలు జరగనున్నాయనగా ఈ సైనిక తిరుగుబాటు వచ్చింది. ఎన్నికలు జరిగితే ప్రజలతీర్పు అభ్యుదయ నిరోధకులకు వ్యతిరేకంగా వచ్చి వుండేదనడానికి ఈ సైనిక తిరుగుబాటే తార్కాణం.

పాకిస్తాన్‌లోని ప్రజాతంత్రఉద్యమాలకు భారత కమ్యూనిస్టుపార్టీ బాసటగా వుంటుంది. పాకిస్తాన్ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలపై జరిగిన ఈ దాడిని పాక్ ప్రజలు త్వరలో ఓడించుతారని కమ్యూనిస్టు పార్టీ ఆశిస్తోంది.

లంక భాషా కలహాల్లో అమెరికా పాత్ర

కొలంబో, అక్టోబరు 13

లంకలో చెలరేగిన భాషాకలహాల్లో కక్షిలు భారతదేశంలోని కొన్ని సంస్థలు, లంకలోని అమెరికా సమాచార శాఖకు పాత్ర వుందని, దీనిపై తక్షణం లంక ప్రభుత్వం విచారణ జరిపించాలని శ్రీ యస్. డి. బండార్ నాయకే లంక శాసనసభలో కొత్తతీర్మానం ప్రతిపాదించారు.

మృదులా సారాభాయ్ పిటిషన్ త్రోసివేత

న్యూఢిల్లీ, అక్టోబరు 13

శ్రీమతి మృదులా సారాభాయ్ కాశ్మీరు దేశపు కాపలాకు చేసుకున్న హెబియస్ కార్పస్ పిటిషన్‌ను నేడు సుప్రీంకోర్టు త్రోసివేసింది.

ప్రభుత్వం తనను అరెస్టుచేయటం చట్టసమ్మతం కాదని సారాభాయ్ వాదించింది.

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల పై ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద మృదులా సారాభాయ్‌ని ఆగస్టు 6వ తేదీన పోలీసులు అరెస్టుచేశారు.

షేఖ్ అబ్దుల్లా నివాసాలను ప్రచారం చేస్తున్నదనీ, కాశ్మీర్ ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు, కాశ్మీర్ భారతదేశ విలీనీకరణను భగ్నంచేసేందుకు పాకిస్తాన్ ఏజంట్ల సహాయంతో కుట్ర పన్నుతున్నదనీ ఈమెపై ప్రభుత్వం నేరంమోపింది.

కేరళ ఆహారస్థితిపై అఖిలపక్ష చర్చ

శ్రీ పట్టం తానుపిళ్ళై వేచీ

తిరువనంతపురం, అక్టోబరు 13

కేరళ ఆహారపరిస్థితిని గురించి ఆహారమంత్రి శ్రీ కె. సి. జార్జి నేడు అఖిలపక్ష సమావేశం జరిపి చర్చలు సాగించారు.

కాని ప్రజాసోషలిస్టునాయకుడు శ్రీ పట్టంతానుపిళ్ళై చిన్న వేలిపెట్టుకొని ఈ చర్చలలోంచి బాగాటేశారు.

కమ్యూనిస్టులు కానకాలను అతిక్రమించకుండా అరికట్టి అధికాహారోత్పత్తిని సాధించడానికి తగిన పరిస్థితులు కల్పిస్తామని హామీ ఇస్తారా అని శ్రీ తానుపిళ్ళై మంత్రిని కోరారు.

ఇది ఈ సభకు సంబంధించిన సమస్యకాదని మంత్రి ఎంతో వచ్చ చెప్పయారారు. కాని శ్రీ తానుపిళ్ళై వినలేదు. ఈ సమస్యను సభలో చర్చించడానికి వీల్లేకపోతే తను పార్టీనడమే అనవసరమని శ్రీ పిళ్ళై అన్నారు.

ఈ అఖిలపక్ష సభలో శ్రీ తానుపిళ్ళైతో కాంగ్రెసు, కమ్యూనిస్టు, రిపబ్లికన్ సోషలిస్టుపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆహారమంత్రి శ్రీ కె. సి జార్జి, ఆహారశాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వం తరఫున పాల్గొన్నారు. పీరంతా రెండు గంటలసేపు చర్చలు జరిపారు.

సమావేశానంతరం మంత్రి శ్రీ జార్జి పత్రికలవారితో ప్రసంగిస్తూ, రాష్ట్ర ఆహార పరిస్థితిని చర్చించి ఈ సమావేశంలో కొన్ని నిర్ణయాలను చేశారని చెప్పారు.

సింహళ ప్రభుత్వానికి సమ సమాజ పార్టీ సహాయ నిరాకరణ

కొలంబో, అక్టోబరు 13

సింహళంలో బండారునాయకే ప్రభుత్వానికి తామింతవరకూ యిస్తున్న అనురూప సహకారాన్ని ఇకనుంచి విరమించాలని లంక సమ సమాజ పార్టీవారు (ట్రాట్‌స్కీవాదులు) ఇక్కడ జరిగిన ప్రత్యేక మహాసభలో నేడు నిర్ణయించారు.

భాషాకలహాలకు బండారునాయకే ప్రభుత్వ విధానాలే కారణమనీ, ఈ ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఊడిగం చేసేస్థితికి దిగజారిందని సమసమాజపార్టీవారు తీర్మానించారు. దేశంలోని రాజకీయ సంక్షోభానికి, ఆర్థిక దుస్థితికి, విదేశ పెత్తనానికి బండారునాయకే ప్రభుత్వ మే బాధ్యత వహించాలన్నారు.

ఇటీవల పార్లమెంటులో జరిగిన ఓటింగ్ రీత్యా లంక కమ్యూనిస్టుపార్టీ కూడా బండారునాయకే ప్రభుత్వానికి సహాయ నిరాకరణ చేస్తున్నట్లు స్పష్టమయిందని, ఇక ఇప్పుడు సమసమాజపార్టీ చేసిన సహాయ నిరాకరణతో లంక ప్రభుత్వానికి వామపక్షాలకూ వడుమ పెద్ద గండి ఏర్పడినట్లేనని ఇక్కడరాజకీయవర్గాల వారువ్యాఖ్యానిస్తున్నారు.

జేబ్రోలు శ్రీ అరుగోదయ నాట్య మండలివారు గుంటూరులో ఈ నెల 4వ తేదీన 'రాజయోగి' నాటకం ప్రదర్శించారు.

విశాలంధ్రనామ సంవత్సర
శాలివాహన శకమానం ఆశ్వయుజమాసం
తదియ రా. 7-37
విశాఖ సా. 6-30

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, పేటుకూరు బలరామమూర్తి; విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-2.

దసరాకు తగ్గింపు టిక్కెట్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 11

రైల్వేవారు దసరా పండుగ సందర్భంలో, తగ్గింపు రేట్లకు తిరుగు ప్రయాణం టిక్కెట్లను విడుదల చేస్తారు. ఇవి అక్టోబరు 9 నుండి 22 వరకు లభిస్తాయి.

అణ్వస్త్ర పాటవ పరీక్షలు నిలపాలి

ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 12

అటంబాంబులు మరి కేళలన్నీ అణ్వస్త్రపాటవ పరీక్షలను నిలిపివేయాలనే భారతదేశ అభిప్రాయమని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు.

ఇంతకుముందు ఆదివేసిన పాటవ పరీక్షలను సోవియట్ యూనియన్ మరల ప్రారంభించిన విషయమై అభిప్రాయం కలిబుచ్చమని కోరగా శ్రీ నెహ్రూ సమాధానం చెపుతూ ఇలా అన్నారు:

అణ్వస్త్ర పాటవపరీక్షలను నిలిపివేయడానికి సోవియట్ నిర్ణయించుకున్నప్పుడు మనమంతా సంతోషించాం. కొంతకాలంతరువాత తానూ నిలుపుదల చేయగలమని అమెరికా, బ్రిటన్‌లు అన్నాయి. కాని యింతవరకూ అవి తమ పరీక్షలను నిలిపివేయలేదని సోవియట్ యూనియన్ మరల ప్రారంభించింది.

అటంబాంబు అన్ని దేశాలన్నీ అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిలిపివేయాలని కోరడంకంటే ఈ విషయంలో ఇంక నేను చెప్పవలసిందేమున్నది?

సోవియట్‌లో మరొక అణ్వస్త్ర పరీక్ష

వాషింగ్టన్, అక్టోబరు 12

సోవియట్ యూనియన్ నేడు ఆర్కిటిక్ ప్రాంతంలో మరో అణ్వాయుధ పరీక్ష జరిపిందని అమెరికా అణుశక్తి కమిషన్‌వారు నేటిరాత్రి ప్రకటించారు.

అమెరికాలో అణ్వస్త్ర పరీక్ష

లాడ్‌వెగాస్, అక్టోబరు 13

అమెరికావారు నేడు కూడా ఎడారిలో గాలిగుమ్మటంమీద ఒక అణ్వస్త్రాన్ని పేల్చి పరీక్షించారు. ఈ గాలిగుమ్మటం భూమికి 15 వందల అడుగుల ఎత్తునవుంది.

మొరాకో కమ్యూనిస్టు నాయకుని అరెస్టు

కాంగీర్, అక్టోబరు 13

మొరాకో కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి అలీయాకాను, పోలీసులు అరెస్టుచేశారు. మరో 9 మంది కమ్యూనిస్టులను, కమ్యూనిస్టుపార్టీ ప్రెస్ మీద దాడిచేసి అనేక పత్రికలను స్వాధీనం చేసుకున్నారు.

మొరాకో కమ్యూనిస్టుపార్టీమీద నిషేధంవుంది.

జవుళి కార్మికులకు కళాశాల

ఇండోర్, అక్టోబరు 13

జవుళి కార్మికులకు తమ వృత్తిలో శిక్షణ యిచ్చేందుకు కర్చేసెలలో యిక్కడ ఒక కళాశాలను ప్రారంభించబోతున్నారు ఈ కళాశాలను హిందూస్థాన్ మజ్దూర్ సేవక్ సంఘం వారు నిర్వహిస్తారు. కార్మికులకు ఈ కళాశాలలో ఆరు నెలలు శిక్షణ యిస్తారు. భారతదేశంలో తొలతరహాకు చెందిన కళాశాలను స్థాపించటం ఇదే మొదటిసారి.

పోప్ అంత్యక్రియలు

వాటికన్, అక్టోబరు 13

ఇటలీలో వాటికన్ నగరంలో పోప్ పయస్‌కు సర్వలాంఛనాలతో నేటిరాత్రి అంత్యక్రియలు జరిగాయి.

పాక్ మంత్రులకు జామీను నిరాకరణ

కలకత్తా, అక్టోబరు 13

నిన్న అరెస్టు అయిన పాకిస్తాన్ మంత్రులకు, ఉన్నత అధికారులకు హాబీ కజీబిజిబల్ ఆఫీసరు నేడు జామీను ఇవ్వడానికి నిరాకరించారు.

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం సమాప్తి

మద్రాసు, అక్టోబరు 13

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి సమావేశం నేటిరాత్రి సమాప్తమైంది. ఆరురోజులుగా జరిగిన ఈ సమావేశంలో సమితివారు దూరప్రాచ్య సంక్షోభం, దేశ ఆహారపరిస్థితి, పాకిస్తాన్ పరిస్థితి, నూతన ఆస్ట్రేలియా రివిజనిస్ట్ అవతరణ మున్నగు విషయాలపై తీర్మానాలు చేశారు.

సమావేశానంతరం ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ పత్రికలవారితో ప్రసంగిస్తూ జాతీయ సమితి చర్చించిన ప్రతి విషయంపైన ఏకగ్రీవ నిర్ణయాలు జరిగాయన్నారు.

విదేశ పెట్టుబడులకు అనుకూలస్థితి

బొంబాయి, అక్టోబరు 12

భారతదేశంలో విదేశ పెట్టుబడులు స్వేచ్ఛగా రావడానికి గత రెండు మూడు సంవత్సరాలలోనూ పరిస్థితులు చాలా అనుకూలంగా మారాయి అని అమెరికా ఆర్థికశాఖ సహాయకార్యదర్శి జి. దగ్లస్ డిల్లన్ నేడిక్కడ మాట్లాడుతూ అన్నారు.

కటక్‌లో జవుళి కార్మికుల ప్రదర్శన

కటక్, అక్టోబరు 12

కటక్‌లో మూడువేలమంది జవుళి కార్మికులు దసరాకు మూడు నెల్ల జీతాన్ని బోనస్‌గా యివ్వాలని కోరుతూ నేడు పెద్ద ప్రదర్శన చేశారు.

పాక్ పోలీసుల సోదాలు

క్వెట్టా, అక్టోబరు 13

బెలూచిస్థాన్ గాంధీ, అబ్దూస్ సమద్ ఖాన్ సోదరుడు బాచీ అబ్దుల్ సలామ్ యింటిపై నేడు పాక్ పోలీసులు దాడిచేసి, అనేక "ప్రమాదకర వస్తువులను" స్వాధీన పరచుకొన్నారని పాకిస్తాన్ వార్తా సంస్థ తెలియచేస్తోంది.

సలామ్ ఇంటిలోని గాంధీ, నెహ్రూల చిత్ర పటాలను రంపంతో చేసిన కృష్ణ విగ్రహాన్ని, కమ్యూనిస్టు సాహిత్యాన్ని, అనేక అమూల్య గ్రంథాలనూ పోలీసులు, స్వాధీన పరచుకున్నారు. 600 ఇనుప టోపీలు, ఒక జాబితా రకం ఖడ్గం ఈ దాడిలో దొరికాయని పోలీసులు ప్రకటించారు.

జెహాద్ ఖైదీల విడుదల

న్యూఢిల్లీ, అక్టోబరు 13

అజాద్ కాశ్మీరులో యుద్ధవిరమణ రేఖను అతిక్రమించడానికి ప్రయత్నించిన సందర్భంలో అరెస్టుఅయిన జెహాద్ కజ్జాలంతని విడుదల చేయడానికి పాక్ సైనిక నియంతలు నిశ్చయించారని ఇక్కడికి వార్తలు చేరాయి.

ఆంధ్ర యూనివర్సిటీ స్నాతకోత్సవం

వాల్తేరు, అక్టోబరు 13

ఆంధ్ర యూనివర్సిటీ స్నాతకోత్సవం డిసెంబరు 6వ తేదీన జరగనున్నదనీ, ఈ స్నాతకోత్సవానికి యూనివర్సిటీ ఛాన్సలర్ అధ్యక్షత వహిస్తారనీ రిజిస్ట్రారు ఈ నేడు ప్రకటించారు.

రష్యాపై అమెరికా బెలూన్లు

మాస్కో, అక్టోబరు 13

రష్యాపైకి అమెరికావారు పరిశోధన బెలూన్లనుపంపుతున్నందుకు నిరసన తెల్పుతూ సోవియట్ ప్రభుత్వం అమెరికాకు లేఖ అందజేసిందని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది. రష్యాలో నేలకు దిగిన ఇలాంటి కొన్ని బెలూన్లను సోవియట్ అధికారులు మొన్న పత్రికా గోష్ఠిలో ప్రదర్శించారు.

విజయవాడలో బాణాసంచా పేలుడు వల్ల నిన్నరాత్రి ఇద్దరు స్త్రీలు దుర్మరణం పాలయ్యారు. వారంతో జిల్లాలో ఇక్కడ ఇలాంటి దుర్ఘటన జరగడం ఇది రెండవసారి.

చెనుకటి బ్రిటిష్ చట్టాలు పాకిస్తాన్‌లో తిరిగి అమలు

లాహోర్, అక్టోబరు 13

గతంలో బ్రిటిష్ పాలనలో అమలు జరుగుతూ ఉండిన పరిహద్దు నేరాల చట్టాన్ని పాక్ సైనిక నియంతలు ఇప్పుడు తిరిగి అమలు జరిపారు. ఆ రోజుల్లో ఆ చట్టం ప్రధానంగా వాయవ్య సరిహద్దు రాష్ట్రంలోని పఠాన్ జాతి ప్రజలను ఉద్దేశించి అమలు జరిపారు. ఇప్పుడు కూడా ఆ ప్రాంతంలో ఈ చట్టాన్ని అమలు జరిపారు.

లెబనాన్‌లో చామూన్ ముఠా అల్లర్లు

బీరుట్, అక్టోబరు 13

లెబనాన్ రాజధాని బీరుట్‌లోనూ, లోగడ చామూన్ వ్యతిరేక తిరుగుబాటుకు జన్మస్థానమైన ట్రిపోలిస్‌లోనూ చామూన్ పార్టీఅయిన క్రిస్టియన్ ఫలాంగ్ పార్టీకీ, ప్రస్తుత ప్రభుత్వ అనుకూల వర్గాలకూ మధ్య జరిగిన సంఘర్షణల్లో గతమూడు రోజుల్లోనూ మొత్తం ఇరవైమంది లోనూ 16 మంది ట్రిపోలిస్‌లోనే చనిపోయారు.

ప్రస్తుతప్రధాని రషీద్‌కరామీ ట్రిపోలిస్‌పౌరుడు. ఈ వాస్తవికతనూ, ఉద్రేకాలను తగ్గించడంలోనూ ఆయన హుటాహుటిని అక్కడికి వెళ్లారు.

జోర్డాన్‌కు అమెరికా డబ్బు

అమ్మాన్, అక్టోబరు 13

జోర్డాన్‌రాజు హుసేన్ ప్రభుత్వానికి అమెరికా ప్రభుత్వం 75 లక్షల డాలర్లు అప్పు ఇవ్వడం గురించి ఉభయప్రభుత్వాల ప్రతినిధులకు నేడిక్కడ ఒడంబడిక కుదిరింది. ఇందులో 50 లక్షల డాలర్లను వెంటనే చెల్లిస్తారు. మిగిలిన 25 లక్షలూ జోర్డాన్ ప్రభుత్వం కోరినప్పుడు ఇస్తారు.

శిస్తు బకాయిల నిమిత్తం జప్తులు

చట్టం సవరణకు యోచన

హైద్రాబాద్, అక్టోబరు 13

హైద్రాబాద్ భూమిశిస్తు చట్టంలో శిస్తు బకాయిలు చెల్లించకపోతే జప్తు చేసేటప్పుడు కొన్నిరకాల సామాగ్రులను మినహాయించుకూ నిబంధన ఉంది. కాని ఆంధ్రప్రాంతంలో అధికారుల ఉత్తర్వుద్వారానే అటువంటి మినహాయింపులకు అవకాశం ఉంది.

ఇట్టి మినహాయింపు వస్తువుల జాబితాను మద్రాసు రెవెన్యూ రికవరీ చట్టంలో చేర్చడానికి, ఈ జాబితాను ఇంకా అవసరమైతే కొత్తవి చేర్చడానికి తగు అధికారం పొందడానికి ప్రభుత్వం యోచిస్తున్నది. (వి. వి.)

భద్రాచలం దేవాలయం

మంత్రి వివరణ

హైద్రాబాద్, అక్టోబరు 18

భద్రాచలం రామాలయం ఇకముందు తూర్పుగోదావరి జిల్లా దేవాదాయ వాఖవారు దీనిని నిర్వహిస్తారని హిందూమతాదాయ సంస్థల కమిషనర్ నిర్వహణక్రిందకు చేర్చబడిందని ఆ శాఖ మంత్రి శ్రీ ఎ భగవంతరావుగారు పత్రికలవారితో చెప్పారు. ఇంతవరకు ఈ దేవాలయం హైద్రాబాద్ ప్రభుత్వం చేతుల్లో ఉంది. ఈ దేవాలయాన్ని మరమ్మతు చేసి యాత్రికులకు అవసరపు సౌకర్యాలను కల్పిస్తామని మంత్రిఅన్నారు. జిల్లాకు మూడు ప్రసిద్ధదేవాలయాలను పునరుద్ధరించే కార్యక్రమాన్ని తీసుకున్నట్టు తెలిపారు. కర్నూలుజిల్లాలో అహోబిలం, తూర్పుగోదావరి జిల్లాలో పిఠాపురం, ద్రాక్షారామం, కడప జిల్లాలో పుష్పగిరి మొదలైనవి ఈ జాబితాలో ఉన్నాయన్నారు. సుబాబీ సరకారు జిల్లాలోని అలంపురం శ్రీరంగపురం, మొదలైన దేవాలయాలను కూడా పునరుద్ధరించడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

దేవాలయాల నిధులతో పాఠశాలలకు ఆశ్రయం కల్పిస్తామని కూడా మంత్రి తెలిపారు.

భీమా ఉద్యోగుల నిరసన ప్రదర్శన

హైద్రాబాద్, అక్టోబరు 13

హైద్రాబాద్ డివిజన్ భీమా ఉద్యోగులు తమకు బోనసులు యివ్వనందుకు నిరసనగా ఈ నెల 11వ తేదీన ప్రదర్శనలు జరిపారు. ప్రధాన గిరి కోఠిలో బహిరంగసభ జరిపారు. సభలో రాష్ట్ర క్లెడ్ యూనియన్ నాయకుడు శ్రీ ఎస్. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ భీమా జాతీయకరణపట్ల వ్యతిరేకభావం కల్గించడానికే ఇటువంటి చర్యలను అధికారులు పుట్టిస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ బ్యాంకుఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీదీక్షిత్ కూడా భీమాఉద్యోగుల కోర్కెలను బలపరుస్తూ మాట్లాడారు.

అభ్యుదయ నాట్య మండలి ప్రదర్శనలు

హైద్రాబాద్, అక్టోబరు 13

అభ్యుదయ నాట్యమండలి, నవ సాంస్కృతికసంఘం కలిసి హైద్రాబాద్‌లో ఈనెల 19వ తేదీన నగర కమ్యూనిస్టు మహాసభ సందర్భంలో సాంస్కృతిక ప్రదర్శనలు యివ్వనున్నారు. 'దేశగీతం' ఏకాంకిక, మరొకఉర్దూ నాటిక ఇతర నృత్యాలను వీరు ప్రదర్శిస్తారు టిక్కెట్లు వీపుల్స్ బుక్ హౌస్, గన్‌ఫౌండ్రీ, చంచలగుడ కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులలో దొరుకుతాయి. బుల్లేపల్లిలోని స్త్రీల పారిశ్రామిక సహకారసంఘంలోను దొరుకుతాయి.

డి. బి. ఆర్. మిల్లు కార్మికుల కోర్కెలు

హైద్రాబాద్, అక్టోబరు 14

హనుమంతరావు కమిటీ సిఫార్సులను వారం రోజులలోగా అమలు జరుపకపోతే తాము నిరాహారదీక్ష పూనుతామని స్థానిక డి. బి. ఆర్. మిల్లు కార్మికులు అక్టోబరు 11వ తేదీన సమావేశమై తీర్మానించారు. సమ్మె కమిటీని ఏర్పరచారు. జీతాలు పెంచకలిపిందన్న కోర్కెను యజమానులు చాలకాలంగా త్రోసిపుచ్చుతున్నారనీ, అందుచేత తామీ చర్యకు పూనుకోవలసి వచ్చిందనీ తీర్మానంలో తెలిపారు. యజమానులతో సంప్రదింపులు ప్రారంభించకలసిందనీ, ఇవి విఫలమైతే ఆ తరువాత నిరాహారదీక్ష పూనాలనీ నిర్ణయించారు. (వి. వి.)

కొత్త సైన్సుకళాశాలలో ముఖ్యమంత్రి ప్రసంగం

హైద్రాబాద్, అక్టోబరు 14

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి నేడు కొత్త సైన్సు కళాశాల విద్యార్థిసంఘం సమావేశంలో మాట్లాడుతూ, విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉండాలని అన్నారు. క్రమశిక్షణా రాహిత్యం, అవినీతి పెరిగిపోవడంవలననే పాకిస్తాన్‌లో సైనిక నియంతృత్వం ఏర్పడిందని అన్నారు. తెలంగాణాలో ప్రారంభించబడిన నల్లగొండ తదితర కళాశాలల నిర్వహణను ప్రభుత్వం తీసుకోనున్నదని, దాని అభివృద్ధికి ప్రణాళికలో కేటాయిస్తున్నామనిఅన్నారు.

భారతదేశంలో జర్మనీ పెట్టుబడులు

జర్మనీ ఆర్థికమంత్రి పత్రికా గోష్ఠి

న్యూఢిల్లీ, అక్టోబరు 18

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని చివరి రెండు సంవత్సరాలలో అవసరమైన ఖర్చుకోసం తన దేశం ఆరుకోట్ల డాలర్లను సహాయం చేయగలదని పశ్చిమ జర్మనీ ఆర్థిక వ్యవహారాల మంత్రి డాక్టర్ లుడ్విగ్ ఎర్‌హార్డ్ ఇక్కడ తెలియచేశారు.

ఎర్‌హార్డ్ నేడిక్కడ దేశ పత్రికా గోష్ఠిలో ప్రసంగించారు.

భారతదేశంలో జర్మనీ పెట్టుబడులను గురించి డాక్టర్ ఎర్‌హార్డ్ మాట్లాడుతూ నైతికంగా భారతదేశం ప్రతిష్ఠ హెచ్చుగా వున్నదనీ, అందువలన జర్మనీ పెట్టుబడిదారులు ఇక్కడ తమ పెట్టుబడులను పెట్టడానికి సంసిద్ధంగా వున్నారనీ తెలియచేశారు.

ప్రభుత్వ లంక భూముల అక్రమ అమ్మకం

ఏలూరు, అక్టోబరు 12

శ్రీ సంకు అప్పారావు (ఎం. ఎల్. సి)గారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"పశ్చిమగోదావరిజిల్లా తణుకు తాలూకా కానూరు అగ్రహారం గ్రామంలో గోదావరిలో కానూరు లంక అనే పేరుతో యస్. 874-58 సెంట్లు భూమియున్నది. దీనిలో యస్ 128-83 సెంట్లు తూర్పుగోదావరి జిల్లా రెవెన్యూ ఏరియాలోనిది కాని యస్. 874-58 సెంట్లు తన స్వంత భూమియని శ్రీ రాజా వెంకట కుమార అప్పారావు బహద్దరుగారి పత్నీ శ్రీమతి రాజా ఇందిరాదేవి బహద్దరీ కుమారరాణీగారు అమ్మివేశారు.

శ్రీమతి ఇందిరాదేవిగారు యీ భూమిపదవని పట్టాకొరకు ప్రయత్నిస్తే 1956 లో నూజివీడులోని సెటిల్‌మెంటు ఆఫీసుగారు తిరస్కరించారు. తరువాత ట్రిబ్యునల్‌కు పట్టాకొరకు దరఖాస్తు పెట్టుకొనగా అదీ తేదీన తిరస్కరింపబడింది.

"ఈ విధంగా యీ భూమికి తమ స్వంత పట్టాలేకుండానే ఇందిరాదేవిగారు యీ భూమిని అమ్మడం జరిగింది.

ఈ భూమిని కొన్నవారు ఇప్పుడు పట్టాలు సంపాదించుటకు గట్టి ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో యస్. 128-83 సెంట్లు అసలు పశ్చిమగోదావరిజిల్లా రెవెన్యూ ఏరియాలోనిదేకాదు. ప్రభుత్వం యీ విషయాన్ని వెంటనే విచారణకు పెట్టాలని కోరుతున్నాను.

తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాలలోని కూలీసంఘాలు ఈ విషయంలో గట్టి శ్రద్ధతో పనిచేయాలని కోరుచున్నాను.

కేసు నిలుపుకొనే బలంలేక దక్షిణాఫ్రికా ప్రభుత్వ తిరోగమనం

కేప్‌టౌన్, అక్టోబరు 1

దక్షిణాఫ్రికా ప్రభుత్వం రంగు జాతుల వారిమీదా, వారిపట్ల సానుభూతిగల శ్వేతజాతివారిమీదా — మొత్తం 91 మంది మీద దేశద్రోహనేరం ఆరోపించి కేసు పెట్టింది. వీరిలో కొంతమంది స్త్రీలు కూడా. కమ్యూనిస్టు సానుభూతిపరులని వీరిపై ఆరోపణలలో ఒకటి. ఈ కేసు విచారణ ఇప్పటికి రెండేళ్ళపాటు సాగింది.

అయితే ఇంతలోనే ప్రభుత్వం ఏమనుకున్నదో, ఈ కేసు విచారణ కొద్దిసేపు జరిగిన తరువాత, ప్రభుత్వ న్యాయవాది హఠాత్తుగా లేచి, ప్రభుత్వం ఈ కేసు ఉపసంహరించుకున్నదని తెలిపారు.

మద్దాయిలలో సహా కోర్టు అంతా కొద్దిసేపు నిర్ఘాంతపోయింది.



మా వాచీలు, గడియారములు పరిపూర్ణమైన ధరలకు ఖరీదుచేసి వారంలో అప్పట్లు సంపాదించుటకు మంచి కమీషన్ పద్ధతిపై పనిచేయు ఎజెంట్లు కావలెను. పెట్టుబడి అవసరంలేదు. ఉచిత కేటలాగు షరతులకు వ్రాయండి.

INDO SWISS CORPORATION,
229 Masjid Bunder Road,
Bombay - 3

Something ... EXTRA FINE NO 1
ADLER FOUNTAIN PEN
• DURABILITY • STURDY • SMOOTH WRITING
MFR. BY ASHOK TRADING CO. MEAT ROAD, BOMBAY-10.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమునకు సోర్ డిస్ట్రిబ్యూటర్లు కావలెను.



జండూ ఫార్మసుటికల్ వర్క్సు లిమిటెడ్,
గోకల రోడ్ సౌత్, బొంబాయి-28.
Graphic 2/8



P.M. Rathod & CO. PVT. LTD.
RATLAM (M.P.)

Some of our Outstanding PREPARATIONS
* NINE FLOWERS
* FANCY FLOWER
* ROYAL MUSK
* KESARIN
* BOQUET "48"
* GULESHABBO
* MASTANA
* ROYAL JASMIN
* NIGHT QUEEN

IMPORTANT
P. M. RATHOD & CO., PVT LTD IS AT RATLAM ONLY AND HAS NO BRANCH AT RAJKOT OR ELSEWHERE BEWARE OF IMITATIONS

MPS

STOCKISTS:
M/s Shree Krishna & Co., Vijayawada.
M/s The Modern Perfumery Works, Vijayawada-1.